అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 24 జనవరి 2023



## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన తిమ్మాపురం భూ నిర్వాసితులు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామ భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మెన్ఎడ్ల సత్తి రెడ్డి , ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్ లు మాట్లాడుతూ మాకు భూముల నష్టపరిహారం మొత్తం ఒకేసారి చెల్లించాలని పాత అవార్డును తొలగించి, కొత్త అవార్డు ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ప్రధాన కార్యదర్శి స్పందిస్తూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ వల్లందాస్ పరమేష్ కుమార్, వలబోజు నరసింహాచారి ఓంకార్ చారి సిద్దా చారి డొంకెల రాజేష్ ఎండి బాబా నకరికంటి సుధాకర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పులిపలుపుల భద్రయ్య, యువజన నాయకులు నల్ల తీగల వేణు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నేడు తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీకండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి,కౌన్సిలర్ చాగంటి అనసూయ రాములు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# నేను ఎస్సైను... నాకు డబ్బులు ఇవ్వాల్సిందే..

- సివిల్ కేసుల్లో డబ్బులు వసూలు
- సీఐ ఎస్‌హెచ్‌ఓగా ఉన్న ఎస్సై ధైర్యం ఏమిటో?
- గుట్ట పీఎస్‌లో ఓ ఎస్సై నిర్వాకం

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గం లోని అన్ని పోలీస్ స్టేషన్లనూ ఎస్సైలు ఎస్ హెచ్ఓలు గా ఉండగా యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పుణ్యక్షేత్రంలో ఉండడంతో పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆ స్టేషన్‌కు సీఐని ఎస్‌హెచ్ఓగా నియమించింది. దీంతోపాటు ఆయన పరిధిలో నలుగురు ఎస్సైలను కూడా నియమించారు. వారిని నాలుగు దిక్కులకు ఒక్కొక్కరిని ఇన్‌చార్జిలుగా ఉంచారు. అందులో ఒక ఎస్సైను పట్టణంలోని పడమర భాగంలోని గుండ్లపల్లి, పాత గుట్ట రోడ్డు, దాతర్ పల్లి వరకు బాధ్యతలు ఇచ్చారు. దీంతో ఆ ఎస్సై సివిల్ వ్యవహారాల్లో తరచూ ఇప్పటికే బాధితుల నుండి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి

**సివిల్ కేసుల్లో డబ్బులు వసూలు**

పాతగుట్ట రోడ్డు, గొల్ల గుడిసెలు ,దాతర్ పల్లి , గ్రామంలో ఎక్కువగా సివిల్ కేసులు ఉండడం ఆ ఎస్సైకి కలిసి వచ్చింది. బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావడమే అదునుగా వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని డబ్బులు దండుకోవడమే పనిగా పెట్టుకున్నాడు. గుట్ట నుండి పాత గుట్ట కు వెళ్లే దారిలో ఒక సర్వే నెంబర్ భూమిలో హద్దుల సమస్య ఉండడంతో వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మొదట ఒక వర్గం వైపు మాట్లాడి డబ్బులు వసూలు చేసిన ఆ ఎస్సై తర్వాత మరో వర్గం పై కేసు నమోదు చేసి వారి దగ్గర కూడా వసూళ్లకు పాల్పడ్డాడు. గొల్ల గుడిసెలు గ్రామంలో కూడా ఒక ప్లాట్ విషయంలో ఒక వర్గం వైపు నిలబడి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దాతర్ పల్లి గ్రామంలో కూడా ఒక కేసు విషయంలో ఇరు వర్గాలకు తగాదాలు పెట్టి డబ్బులు వసూలు చేసినట్లు బాధితులు గగ్గోలు పెడుతున్నారు.

**ఎస్‌హెచ్‌ఓ ఉండగా ఎస్సై ధైర్యం ఏమిటో**

యాదగిరి గుట్ట పీఎస్ లో సీఐ ఎస్ హెచ్ఓగా ఉండగా ఆ ఎస్సై బహిరంగంగా డబ్బులు వసూలు చేస్తుండడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం ఉన్న ఎస్ హెచ్ ఓ ఇక్కడకు రాక ముందు నుండే ఆ ఎస్సై వసుల్ల కు పాల్పడుతున్నట్టు తెలిసింది. ప్రస్తుతం ఎస్‌హెచ్ఓ హయాంలో కూడా వసూళ్లు రెట్టింపు జరుగుతున్న ఎందుకు పట్టించుకోవట్లేదు అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

ప్రస్తుతం వసుళ్లకి పాల్పడుతున్న ఎస్సై గతంలో ఘట్కేసర్ తో పాటు రాచకొండ పరిధిలో కొన్ని పిఎస్ లలో పనిచేసినట్టు తెలిసింది.అక్కడ కూడా ఇలాగే వివాస్పద వైఖరి ప్రదర్శించినట్లు వినికిడి శాఖా పరమైన చర్యలు కూడా పోలీసు అధికారులు తీసుకున్నట్టు తెలిసింది.

**నిజం అని తెలితే కఠిన చర్యలు**

**సీఐ సైదయ్య**

గుట్ట పోలీస్ స్టేషన్లో ఎస్సై అక్రమ వసూలు తమ దృష్టికి రాలేదని సిఐ సైదయ్య నవ తెలంగాణ కు తెలిపారు కొంతమంది కావాలని కూడా దుష్ప్రచారం చేస్తారని,డబ్బులు వసూల్లో నిజం ఉంటే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. తాము కూడా వసుళ్ల విషయాన్ని విచారణ చేస్తామని నిజమాని తేలితే చర్యలు తీసుకుంటామన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు




రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో భాగంగా బాలాజీ ఫౌంక్షన్ హాల్లో మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ మెరుగు రామలింగయ్యతో పాటు కమిటి సభ్యులతో మంత్రి ప్రమాణ స్వీకారం చేపించారు. అంతకు ముందు వెంపాడ్ వద్ద ఎమ్మెల్యే నోముల నర్సింహాయ్య, గుండేబోయిన రామ్మూర్తియాదవ్ కాంస్య విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పీఏసీఎస్ గోదాం భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం పదమే ఉచరించనీ వాళ్ళు నేడు రాష్టానికి నిద్ర చేయడానికి వస్తున్నారన్నారు. మోడీ హయాంలో దేశం తలసరి ఆదాయం తగ్గిపోయిందని కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం తలసరి ఆదాయం పెరిగిందని పేర్కొన్నారు. దేశంలో అన్ని రాష్టలకు నేడు తెలంగాణ రాష్ట్రం ఒక దిక్సుచిగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అనేక రంగాలను అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే నోముల భగత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మిర్యాలగడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు డీసీసీబి చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ట్రై కార్ చైర్మెన్ రామచంద్రయ్య నాయక్, జడ్పీ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర నాయకులు కాడారి అంజయా యాదవ్, మన్నెం రంజిత్ యాదవ్, ఎంపీపీ బొల్లం జయమ్మ, మాజీ ఎంపీపీ చేకూరి హనుమంతరావు, డీసీసీబీ డైరెక్టర్ వీరిగినేని అంజయ్య, వైస్ ఎంపీపీ బైరెడ్డి వేంకటరెడ్డి, తహశీల్దారు హెచ్. ప్రమీల ఎంపీడీఓ కే.. ప్రమోద్ కుమార్, రైతు సంఘం మండల అధ్యక్షుడు బైరెడ్డి సత్యనారాయణరెడ్డి, తాటి సత్యాపాల్ తదితులున్నారు.

## తెగుళ్ల బారినపడిన వరి పైర్లను కాపాడడానికి సస్యరక్షణ చర్యలు



- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి

వేసవి సీజన్‌లో తెగుళ్ల బారిన పడిన వరి పైర్లను కాపాడడానికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తెగుళ్లు, వైరస్ బారినపడిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి నాట్లు వేసి నెలరోజులవుతున్నప్పటికీ వరి పంటలు ఎదుగుదల లేకుండా నిలిచిపోయా యన్నారు. తెగుళ్ల నివారణ కోసం ఎన్ని రకాల మందులు వాడినప్పటికీ నివారించబడటం లేదన్నారు. పంటలను కాపాడుకోవడం కోసం రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. పురుగు మందులు ఖర్చులు పెరిగిపోయి రైతుల అప్పుల పాలవుతున్నారని తెలిపారు. పంటలు దిగుబడి రాదేమోనని రైతులు, కౌలు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాలన్నారు. తెగుళ్ల నివారణకు ఏ రకమైన మందులు పిచికారి చేయాలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. లేనిపక్షంలో రైతులంతా కలిసి ఆందోళన చేపటతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన, సీపీఐ మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు పాల్వాయి రామిరెడ్డి, వెంకన్న, వెంకటయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సమావేశానికి రానివారు ప్రజా సమస్యలెలా పరిష్కరిస్తారు




- ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల సర్వసభ్య సమావేశానికి రానివారు ప్రజా సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సాధారణ సమావేశంలో ఆమె మాట్లాడారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సాధన సమావేశానికి కొంతమంది ప్రజాప్రతినిధులు, అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులను మండలంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంగా పని చేయాలన్నారు.గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న పనులను వెంటనేపూర్తి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులు ఎక్కడా అలసత్వం వహించొద్దన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ మల్లెలరాణి, ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీఓ తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అర్జీదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ పాటిల్ హేమంతకేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో విజ్ఞప్తులను స్వీకరించారు.ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి 26 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, ఆర్డీవో రాజేంద్రకుమార్,కలెక్టరేట్ సూపరింటెండెంట్ సురేందర్‌రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 39 ఫిర్యాదులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ 29, మున్సిపాలిటీలు 3, జిల్లా గ్రామీణాభి వృద్ధి శాఖ 2, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు 2, జిల్లా పంచాయితీ కార్యాలయము 2, పోలీసు శాఖ ఒకటి ఉన్నాయి. ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జూలకంటి గొంతుక చట్టసభల్లో వినపడాలి

- నిబద్ధత, వ్యక్తిత్వం, ప్రజా పోరాటాల్లో, ప్రసంగాలలో వ్యక్తం
- రంగారెడ్డిని అభినందించిన మెగాస్టార్ చిరంజీవి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజల గొంతుకగా జూలకంటి రంగారెడ్డి చట్టసభలో వినపడాలని సినీ నటుడు మెగాస్టార్ కొణిదేల చిరంజీవి కోరారు. జూలకంటి రంగారెడ్డి రాసిన 'ప్రజల గొంతుక' పుస్తకాన్ని చదివి అభినందించారు. జూలకంటి రంగారెడ్డిని అభినందిస్తూ మెగాస్టార్ చిరంజీవి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్న అతి కొద్ది మంది రాజకీయ నాయకుల్లో జూలకంటి రంగారెడ్డి ఒకరిని తెలిపారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ స్థాపించి ఆ పార్టీ తరపున ఎమ్మెల్యేగా అసెంబ్లీలో లీడర్‌గా ఉన్న సమయంలో జూలకంటి రంగారెడ్డితో పరిచయం కలిగిందని చెప్పారు. మార్క్ లిస్ట్ పార్టీ నేతగా ఆయన అసెంబ్లీలో ప్రజలకు సంబంధించిన పలు అంశాలపై సూటిగా స్పష్టంగా విశ్లేషణాత్మకంగా మాట్లాడుతుంటే నిశ్శబ్దంగా ఆయన ప్రస్తావించే అంశాలను అందరు వినేవారని గుర్తు చేశారు. ఎన్నో సందర్భాలలో జూలకంటి రంగారెడ్డి లేవనెత్తిన అంశాలకు సంధించే ప్రశ్నలకు ప్రభుత్వం వద్ద సమాధానం లేక పోయేదని తెలిపారు. కర్షకులు కార్మికుల సమస్యలతో పాటు సాగునీటి ప్రాజెక్టులు, థర్మల్ పవర్ ప్రాజెక్టుల నిర్మాణంలో చోటు చేసుకుంటున్న అనేక లోసుగుల్ని లేవనెత్తే వారని, అలాగే సామాన్య ప్రజలపై పడే ధరాభావం మొదలుకొని రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై సూటిగా ప్రశ్నించే వారిని పేర్కొన్నారు. ప్రభుత్వానికి కార్నర్ చేసేవారని ఆయన ఎంతో సౌమ్యులు అని చెప్పారు. కానీ ప్రజలకు సంబంధించిన అంశాలపై సూటిగా గట్టిగా మాట్లాడేటప్పుడు ఆయన ఈయన ఒకరేనా అనే అనుమానం కలిగేదని గుర్తు చేశారు. తన అసెంబ్లీ ప్రసంగాలతోపాటు పలు దినపత్రికలలో, ఆయా సందర్భాలలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను వ్యాసాలుగా రాసి వాటిని సంకలనంగా తేవడం ఎంతైనా అభినందనీయమన్నారు. చరిత్రను డాక్యుమెంట్ చేయడం ఎంతో ముఖ్యమని ఆ చరిత్రలో ఎవరెవరు ఏ విధమైన పాత్రను పోషించారో భవిష్యత్తు తరాలకు తెలియజేవడానికి ఇటువంటి పుస్తకాలు ఉపయోగపడతాయన్నారు. పుస్తకానికి 'ప్రజల గొంతుక' అని పేరు పెట్టడం సముచితంగా ఉందని, ప్రజల గొంతుకగా జూలకంటి రంగారెడ్డి భవిష్యత్తులో కూడా ప్రజలకు అండగా నిలబడాలని, ఆయన గొంతుక చట్టసభలలో మళ్లీ వినబడాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. జూలకంటి రంగారెడ్డి నిబద్ధత ఆయన వ్యక్తిత్వంలో, ప్రజా పోరాటాల్లో, ప్రసంగాలలో వ్యక్తం అవుతుందన్నారు. జూలకంటి రంగారెడ్డిని మెగాస్టార్ చిరంజీవి అభినందించడం పట్ల సీపీఐ(ఎం) నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, పాదురి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రొండి శ్రీనివాస, జాతంగి సైదులు తదితరులు ఆనందం వ్యక్తం చేశారు.

## రైతాంగాన్ని మోసగించిన.. మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమం

- రైతుల పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తేవాలి
- పంట రుణాలు మాఫీ చేయాలి
- 26న భువనగిరిలో ట్రాక్టర్లు, బైక్ ర్యాలీ

నవతెలంగాణ - భువనగిరి




ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతాంగాన్ని మోసగించిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాల రాజుగౌడ్, జిల్లా అధ్యక్షులుమేక అశోక్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈనెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా రైతుల ట్రాక్టర్లు, బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్ రైతు సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మేఖ అశోక్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయిసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీ రైతాంగ ఉద్యమం ఫలితంగా కేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మోసగించిందని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మద్దతు ధరలు రైతులకు అందేలా మద్దతు ధరల గ్యారెంటీ చట్టం వెంటనే తేవాలన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీ చేస్తున్న కేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల పంట రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. కేరళ తరహాలో రైతు రుణ విమోచన చట్టం తీసుకువచ్చి రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని కోరారు. రైతులపై బనాయించిన అక్రమ కేసులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా భువనగిరి లో నిర్వహిస్తున్న ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు చీరిక అలివేల, జిల్లా ఉపాధ్యక్షులు గుంగుంట్ల శ్రీనివాస్, జిల్లాకమిటీసభ్యులు , చీరిక సంజీవ రెడ్డి, సూదగానిసత్య రాజయ్య, నూకలభాస్కర్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పాటి శ్రీనివాస్ రెడ్డి , ఆకుల ధర్మయ్య,నూకల భాస్కర్ రెడ్డి, భువనగిరి మండల సహాయ కార్యదర్శికొండ అశోక్ ,వెలగ శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి , శ్రీకాంత్ పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన రాగిరెడ్డి కళింగారెడ్డి(71) గుండెపోటుతో సోమవారం పట్టణంలోని విద్యానగర్లో గల ఆయన నివాసంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయ సింహారెడ్డి, కళింగారెడ్డి నివాసానికి చేరుకొని ఆయన మృత దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి వెంట రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాక్స్ చైర్మెన్ వేలిశెట్టి రామకృష్ణ, నాయకులు పోలగాని శ్రీనివాస్, ఏలకాని రమణ, కాకునూరి సైదులు, పోలగాని ముత్తయ్యగౌడ్, సర్పంచ్ బోగబోయిన రాజు, మాజీ సర్పంచ్ దారం సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన అవిశెటి ముత్యాలు మృతి చెందారు. సోమవారం మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్యగౌడ్, వార్డ్ మెంబర్స్ సాగర్ల వెంకన్న, మాజీ ఎంపీటీసీ ఆవుల నర్సింహ్మా, బీఆర్ఎస్ నాయకులు సుంకరబోయిన నరసింహ, సాగర్ల గంగరాజు, కొత్త లింగ స్వామి, పెండల మిన్నయ్య, మరి భద్రయ్య, నాయకులు పాల్గొన్నారు.

# హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

- పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మొటిక్ చార్జీలు పెంచాలి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిద్రతో నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్‌కు సొంత భవనాలు నిర్మించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మొటిక్ చార్జీలు పెంచాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఆర్డీవో కార్యాలయం ఎదుట విద్యార్థులు నిద్ర చేసి నిరసన తెలిపారు. ఈ నిరసనకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రైతు సంఘం, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ మద్దతు తెలిపారు. నిరసన చేస్తున్న విద్యార్థులను, ఎస్ఎఫ్ఐ నాయకులను నిరసనన విరివింపజేయాలని పోలీసులు బెదిరించారు. పోలీసులు విద్యార్థుల మధ్య కొంత వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లకు, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. హాస్టల్లో ఉండే విద్యార్థులు నెలకు 750 రూపాయలు, 850 రూపాయలు, 1050 రూపాయలతో భోజనం ఏవిధంగా చేస్తారన్నారు. ఒక రోజుకు విద్యార్థికి 33 రూపాయలతోనే ఒక విద్యార్థి ఏ విధంగా నాణ్యమైన భోజనం తింటారు..ప్రభుత్వం పెద్ద మనుసు చేసుకొని ఆలోచించాలన్నారు. ఇవాళ 30 రూపాయలకు కనీసం వాటర్ బాటిల్ రాలేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థుల తరపున ఆలోచన చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మిస్తారని హెచ్చరించారు. ప్రస్తుతం హాస్టల్లో గురుకులాలు అద్దె భవనాలలో ఉండటం, చాలి చాలనీ వసతి గృహాల గదుల్లో విద్యార్థులు మగ్గుతున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన కలెక్టరేట్లు, కొత్త సచివాలయం ఏ విధంగా అయితే కట్టిస్తుందో అదే సంకల్పంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వేంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, డివిజన్ కార్యదర్శి కొర్ర సైదానాయక్, జగన్ నాయక్, దామరచర్ల మండల కార్యదర్శి ధీరవత్ వీరన్న, వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్, ఆకాష్, న్యూమాన్, ఉపేందర్, రవి, మంగ్యా, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు క్యాంపు ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి తిప్పర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహిస్తున్న కంటి వెలుగు క్యాంప్‌ను సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాంపుకు కంటి పరీక్షల కోసం వచ్చిన ప్రజలకు ఎంత మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని, పరీక్షలకు అవసరం మైన అన్ని సిద్దంగా ఉంచుకోవాలని, మందులు, గ్లాసులు వెంటనే



అందించాలని, క్యాంప్‌లో ప్రజలకు ఇబ్బంది లేకుండా కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట నల్లగొండ ఆర్డీఓ జయచంద్రరెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని 34, 35వ వార్డుల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద వెంకటేశ్వర్లు, దైద రాజు అనుచరులు సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సోమవారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే అభివృద్ధి లక్ష్యంగా సీఎం పనిచేస్తున్నారని, బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మెన్ కుర్ర కోటేశ్వరరావు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఉబ్బపల్లీ మధుసూదన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ దైద సోముసుందర్, ఉపాధ్యక్షులు బాసాని గిరి, ఎండీ. షోయబ్, నల్లగంతుల నాగభూషణం, సర్పంచులు లావురి శ్రీను నాయక్, దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఫయాజ్, శివ, దైద కృష్ణ, కందికంటి రమేశ్, కే.విష్ణు, డీ.రాందాస్, ఈట గిరి, కే.సైదులు, డీ.సైదులు, పీ.వెంకటేశ్వర్లు, కే.వెంకటేష్, ఆర్.రోహిత్, శశి, ఎ.విజయ్, ఉబ్బపల్లీ రాజు, దాసరి సతీష్, డీ.నాగరాజు, ఉదయ్, డీ.ప్రణీత్, వీ.శ్రీను, ఆర్.సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆవేదన ఢిల్లీకి వినిపించే విధంగా కదిలిరండి

- వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలు కోసం జనవరి 26న మిర్యాలగూడలో జరిగే ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం



మిర్యాలగూడ

చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గూడూరులో రైతు ట్రాక్టర్ ర్యాలీపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్న సందర్భంలో రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నేటికీ ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50శాతం కలిపి మద్దతుల నిర్ణయించి గ్యారెంటీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పంటల ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడి 80శాతం కూడా రైతులకు రాక అప్పుల పాలవుతున్నారని, అటువంటి రైతుల రుణాలను రద్దు చేయాలని కోరారు. రుణ విమోచన చట్టం చేసి రైతులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2006 అటవీ హక్కు చట్టం ప్రకారం అర్హులైన అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని, కౌలు రైతులందరికీ గుర్తింపు రుణ, అర్హత కార్డులు ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో దేశ వ్యాప్తంగా మరో రైతాంగ ఉద్యమానికి ఆల్ ఇండియా కిసాన్ సభ సిద్ధమవుతుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక



చిట్యాల

విధానాలు నిరసిస్తూ దేశవ్యాప్తంగా జరిగే ట్రాక్టర్ ర్యాలీలో రైతాంగం లక్షలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి బాబునాయక్, డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కృష్ణ, సీనియర్ నాయకులు వెంకయ్య, శాఖ కార్యదర్శి గోపి, తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 26వ తేదీన నిర్వహించే ట్రాక్టర్ ర్యాలీ నిరసన కార్యక్రమంలో రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, రైతు సంఘం జిల్లా నాయకులు ఆరూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం పిట్టంపల్లి గ్రామంలో ప్రజాసంఘాల సభ్యత్వం క్యాంపెయిన్‌ను ఉద్దేశించి వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేస్తూనే దొడ్డిదారిన రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జనవరి 26వ తేదీన దేశవ్యాప్తంగా జరుగు నిరసన కార్యక్రమంలో రైతులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మెట్టు పరమేష్, జీఎంపీఎస్ మండల నాయకులు మెట్టు నరసింహ, ఐద్వా మండల అధ్యక్షులు కందుల కవిత, సుశీల, మంగమ్మ, అలివేలు, పద్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత స్వశక్తితో ఎదగాలి

ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నిరుద్యోగ యువత స్వశక్తితో ఎదగాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని 33 మంది లబ్ధిదారులకు మంజూరైన సబ్సిడీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువత స్వశక్తితో ఎదగాలని, ఈ సబ్సిడీ రుణాలను ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. ఈ సబ్సిడీ రుణాలతో వ్యాపారులు రాణిస్తూ ఆర్థిక పరపుష్టి సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డు చెందిన చెవుగోని నాగయ్య కుమారుడు సంతు ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. సోమవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సంతును పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# పసుమిత్రలకు కనీస వేతనం నిర్ణయించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ ప్రభుత్వ పశు వైద్య శాఖలో గ్రామీణ ప్రాంతాలలో పశువులకు గొర్రెలకు, మేకలకు, గేదెలకు, అనేక రకాల వైద్య సేవలు అందిస్తున్న పశు మిత్రలందరికీ కనీస వేతనం నిర్ణయించాలని లేదా ఆశా వర్కర్స్ మాదిరిగా పారితోషకాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశు మిత్రల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావుకు, పశు వర్ధకశాఖ జెడీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గేదెల, గొర్రెల, మేకల, కోళ్లకు, కుక్కల తదితర జంతువులకు కృత్రిమ గర్భధారణ, వ్యాక్సిన్, టీకాలు వేయడం శాస్త్ర చికిత్సలు చేయటం, గాలికుంట వ్యాధి, నీలి నలిక వ్యాధి, పోచమ్మ వ్యాధి, దొబ్బ వ్యాధి తదితర జబ్బులకు మందులు వేస్తూ రైతులకు చేదోడు వాదోడిగా ఉంటున్న పసుమిత్రలకు ఎలాంటి వేతనం లేకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వీరికి కనీస వేతనం నిర్ణయించాలని అప్పటి వరకు ఆశా వర్కర్‌ల మాదిరిగా పారితోషకాలు ఇవ్వాలని, గుర్తింపు కార్డు, యూనిఫాం, ప్రమాద బీమా, పీఎఫ్ ఈఎస్ఐ, టీఏడీఏ లు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పసుమిత్రల యూనియన్ అధ్యక్షులు పి మనిషా, ప్రధాన కార్యదర్శిగా అండెం సునీత, జిల్లా నాయకులు ఎస్‌కే. హస్మ, జే.రాధిక, సీహెచ్ దుర్గ భవాని, ఎస్ .మాధవి, డీ. మాధవి, ఎం. మంజుల, బీ. జానకమ్మ, ఎం.సుజాత, ఎన్.సంధ్య, వై సరిత, ఎన్. సంధ్య, ఎం. కవిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# దళిత గిరిజన చట్టాలతో డైరీ తీసుకురావడం అభినందనీయం

- ఎమ్మార్వో చేనాయిల అనిల్‌కుమార్

నవతెలంగాణ-మిర్యాలగూడ

సమాజంలో తరతరాలుగా వస్తున్న అంతరాలు తొలగిపోయి ఆర్థికంగా, సామాజికంగా ప్రజలందరూ అభివృద్ధి చెందినప్పుడే ఈ సమాజం ముందుకు పోతుందని, కేవీపీఎస్ దళిత గిరిజన చట్టాలతో డైరీ, క్యాలెండర్ తీసుకరావడం అభినందనీయమని ఎమ్మార్వో చేనాయిల అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద కేవీపీఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సమగ్ర అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చిందని, దళిత బంధు ఒక వరమని అన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమడాల పరశురాములు మాట్లాడుతూ ప్రపంచ చరిత్ర గతిని మార్చిన మార్క్స్ జీవిత లక్ష్యమైన దోపిడీ లేని సమాజాన్ని ప్రపంచంలో ఎక్కడా లేని దుర్మార్గమైన కుల వ్యవస్థను రూపుమాపడానికి తమ సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గదర్శకంలో సామాజిక ఉద్యమాలతో ముందుకు సాగాలన్నారు. కేవీపీఎస్ జిల్లాలో అనేక సామాజిక ఉద్యమాలు నిర్మించి ఫలితాలు సాధించిన సంస్థగా నిలిచిందన్నారు. ఒక గొప్ప సిద్ధాంతం స్పష్టమైన



కార్యాచరణతో కేవీపీఎస్ అనేక విజయాల సాధించిందన్నారు. సామాజిక అనిచివేతకు ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా కేవీపీఎస్ నిర్మించే అన్ని పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులపై దాడులు జరిగితే ఉద్యమిస్తున్న యువతరం నేడు మనువాదం ద్వారా మన రాజ్యాంగానికి పొంచి ఉన్న ప్రమాదంపైన సంఘటిత, ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించాలన్నారు. గత 15 ఏండ్లుగా కేవీపీఎస్ ముద్రిస్తున్న డైరీ మహనీయుల జీవిత చరిత్రలతో పాటు అనేక చట్టాలు జీవోలు పొందుపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోడిరెక్క రాధిక, జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు దైద జనార్ధన్, తక్కలపల్లి ఏసుబాబు, బొంగరాల ఎల్లయ్య, బొంగరాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాల తనిఖీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని పలు కంటి వెలుగు శిబిరాలను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణచారి సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి పలు సలహాలు, సూచనలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు రాకుండా వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది కావలసిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పట్టణ ప్రజలు కంటి పరీక్షలు చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ రాములు, డీఈ అశోక్, ఏసీపీ నాగిరెడ్డి, ఎస్సైలు ముర్తుజ, శంకర్, వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రం ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ పరిధిలో ఉన్న భవిత కేంద్రాన్ని సోమవారం తెలంగాణ సహిత విద్యా రాష్ట్ర సమన్వయ కర్త బీ.రాములు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాములు తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రత్యేక విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహించవద్దు, వారికి మంచి ప్రావీణ్యం కలిగిన ప్రత్యేక ఉపాధ్యాయులు మీ దగ్గర ఉన్న వారి సేవలు రాష్ట్ర స్థాయిలో మన్నలు పొంది, సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిత ప్రత్యేక శిక్షకులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, సీఆర్పీ జాన్ కిషోర్, ఎల్‌డీఏ వరలక్ష్మి పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశం ఉన్నా..ఆచరణ సున్నా

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి

నవతెలంగాణ-హాలియా

పంగవానికుంటలో రోడ్డుని ఆక్రమణ చేసి అడ్డుగా వేసిన గులకరాళ్ళను వెంటనే తొలగించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చిన పంచాయతీ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆదేశాలు ఉన్న ఆచరణ శూన్యంగా వ్యవహరిస్తున్నారని, తక్షణమే ఎంపీఓపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హాలియాలో స్థానిక ఎండీఓ కార్యాలయం ముందు సంవత్సరం నుండి పోరాటం చేస్తూ కోర్టు ఆదేశాలు తీసుకొచ్చిన బాట క్లియర్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీఓ విధానాలను నిరసిస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న చెన్ను గోవిందరెడ్డి, చెన్నూర్ అరుణల దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. పంచాయతీ అధికారులు ముడుపులను ఆశిస్తూ న్యాయంగా పోరాడుతున్న వారికి పని చేయకుండా ఆక్రమణదారులకు మద్దతిస్తూ డీపీఓకు, డీఎల్‌పీఓకు తప్పుడు సమాచారం



ఇస్తూ ఈ బాట పంచాయతీ పెద్దదిగా చేసిన పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులపై తక్షణమే చర్యలు తీసుకొని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారి ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవతా సైదులు, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, పద్మ, ధనమ్మ, సారమ్మ తదితరులున్నారు.

# తెలంగాణలాగే దేశమంతా అభివృద్ధి జరగాలన్నదే కేసీఆర్ లక్ష్యం

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణా రాష్ట్రంలాగే దేశమంతా అభివృద్ధి జరగాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని గోపలాయిపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు పథకం ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు. కేసీఆర్ సరికొత్త ఆలోచన విధానాలతో దేశమంతా తెలంగాణ వైపు చూస్తుందని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల్లో శరవేగంగా అభివృద్ధి పనులు.. కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గోపలాయిపల్లి గ్రామాభివృద్ధికి ఇప్పటికే 50 లక్షలు కేటాయించామని, గ్రామ పంచాయతీ భవనానికి 20 లక్షలు మంజూరు చేశాం.. అని పేర్కొన్నారు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 30 లక్షలు మంజూరు చేశామని త్వరలో



పనులు ప్రారంభిస్తాం. గోపలాయిపల్లి గ్రామంలో మట్టిరోడ్డు లేకుండా చేసే భాధ్యత తనదే అని ప్రకటించారు. అదేవిధంగా ముదిరాజ్ సంఘ భవనం ఏర్పాటుకు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీమోహన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండెగోని యాదగిరి గౌడ్, ఆ గ్రామ సర్పంచ్ గోసుల భద్రాచలం, వైద్యాధికారి సారా సుల్తానా, చెరువు గట్టు ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మచ్చ ముత్యాలు, ఉప సర్పంచ్ యాట సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు వార్డు సభ్యులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రజావాణిలో ప్రజల నుండి అందిన పిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించ వద్దని అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుండి అందిన పిర్యాదులు పరిశీలించి బాధితులకు తగు న్యాయం చేయాలని సూచించారు.

**వయో వృద్ధులను ఆదరించాలి..**

ప్రజావాణిలో రొండి అంజయ్య లింగమ్మ వృద్ధ దంపతులు తమ పిల్లలు తమను పట్టించు కోవడం లేదని, ఆలనా పాలనా చూడడం లేదని వయో వృద్ధుల సంక్షేమ చట్టం ప్రకారం న్యాయం చేయాలని, తమ కూతురు వెంకట రమణిపై అర్‌డీఓకు పిర్యాదు చేశారు. వయో వృద్ధుల సంక్షేమ చట్టం ననుసరించి ఆర్డీఓ విచారించి శాలి గౌరారం మండలం గురజాల ఉన్నత పాఠశాలలో జీవ శాస్త్రం స్కూల్



అసిస్టెంట్‌గా పని చేస్తున్న వృద్ధ దంపతుల కూతురు బొల్లం వెంకట రమణని ప్రతి నెల పది వెలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో ఆదేశాలు అనుసరించి జిల్లా విద్యాశాఖ అధికారి కూడా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుకు ఆదేశాలు జారీ చేశారు. గత సంవత్సరం నవంబర్ 18 న ఇచ్చిన ఆదేశాలు పట్టించు కొక పోవడంతో వృద్ధ దంపతులు ప్రజావాణిలో పిర్యాదు చేశారు. అదనపు కలెక్టర్ వెంటనే స్పందించి పాఠశాల హెడ్ మాస్టర్‌తో మాట్లాడి వెంటనే 3 నెలలు నెలకు 10 వేల చొప్పున వెంటనే చెల్లించాలని, ఆర్డీఓ కోర్టు ద్వారా జారీ చేసిన ఆదేశాలు అమలు చేయాలని ఆదేశించారు.

## జాన్‌రెడ్డి మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిప్పిడి జాన్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆయన మృతదేహాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు సామ రవీందర్ రెడ్డి, బీ. సోమయ్య, రాచకొండ లింగయ్య గౌడ్, కనుకుల శ్రీనివాసరెడ్డి, యానాల ఇంద్రారెడ్డి, గుడిపల్లి బాల నరసయ్య, కందాల వెంకటరెడ్డి, పొట్ట బత్తుల వెంకటేశం ఉన్నారు. అదేవిధంగా మునిసిపాలిటీ పరిధిలోని పదో వార్డుకు చెందిన గోలి శాంతమ్మ మృతి చెందగా ఆ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## గుర్తు తెలియని శవంపై పచ్చబొట్ల గుర్తులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



చెర్వుగట్టు గ్రామ శివారులోని మోటే లక్ష్మయ్య వ్యవసాయ పత్తి భూమి వెనకాల ఉన్న వెంచర్లో ప్లాట్ నెంబర్ 96 ముందు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కలిసి గుర్తుతెలియని సుమారు 30 నుండి 35 సంవత్సరాల వయసు గల మగ వ్యక్తిని హత్య చేసి గడ్డి, కంపా వేసి మృతదేహంను గుర్తుపట్టకుండా శనివారం రాత్రి కాల్చి వేసినా సంఘటన విధితమే. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి సగం కాలిన శవాన్ని నల్లగొండ ప్రభుత్వాస్పత్రిలో శవ పరీక్ష నిర్వహించగ మృతదేహం శరీరంపై ఎడమ చేయిపై "కావ్య", కుడి చేయిపై రౌండ్ సర్కిల్ కలిగి దానిలో "అమ్మ" అని, కుడి భుజంపై సూర్యుని ఆకారం కలిగి దానిలో "ఓం" పచ్చబొట్టులు ఉన్నాయని స్థానిక ఎస్సై బొడిగ రామకృష్ణ గౌడ్ సోమవారం వెల్లడించారు. ఈ గుర్తులు కలిగిన వ్యక్తి వివరాలు తెలిసిన వారు సీఐ కే.శివరాంరెడ్డి నార్కట్‌పల్లి 9440795610, ఎస్ఐ బీ.రామకృష్ణ ఎస్ఐ నార్కెట్‌పల్లి 9440795635లను సంప్రదించాలన్నారు.



## బస్సు ఎక్కబోయి విద్యార్థికి గాయాలు

- బస్సు ఆపకుండా దురుసుగా వెళ్లిన డ్రైవరు
- జువ్విగూడెం గ్రామంలో విద్యార్థులు రాస్తారోకో ఆందోళన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మోత్కూర్ నుండి నల్లగొండకు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎక్కబోయి విద్యార్థి కిందపడి తీవ గాయాలైన సంఘటన సోమవారం మండల పరిధిలోని జువ్విగూడెంలో చోటుచేసుకుంది. విద్యార్థులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపోలో బస్సులను కుదించి నల్లగొండ నుంచి మోత్కూరుకు నల్లగొండ డిపో బస్సులు నడిపిస్తున్నారు గతంలో నార్కట్‌పల్లి డిపో నుంచి ప్రతి అరగంటకు ఒకసారి ముఖ్యంగా విద్యార్థుల పాఠశాల కళాశాల సమయంలో విద్యార్థులకు అనుగుణంగా బస్సు నడిపేవారు. నల్గొండ డిపో నుంచి బస్సులు తిరుగుతున్న కాలంలో డ్రైవర్లకు నల్లగొండ డిపో అధికారులకు అవగాహన లేకపోవడంతో బస్సుల సంఖ్యను తగ్గించి గ్రామాలలో బస్సులను ఆపకుండా వేగంగా దురుసుగా వెళ్లడంతో విద్యార్థి తరగతులు మిస్ అవుతాయనే ఉద్దేశంతో నడుస్తున్న బస్సు ఎక్కేందుకు ప్రయత్నించగా బస్సు ఢీకొని కిందపడిపోయాడు. దీంతో చేతికి కాలికి తీవ్ర గాయాలయ్యాయి.

**జువ్విగూడెం గ్రామంలో విద్యార్థులు రాస్తారోకో, ఆందోళన**

నార్కట్‌పల్లి మోత్కూర్ రహదారిపై బస్సులను ఆపకుండా వెళ్లడానికి నిరసిస్తూ విద్యార్థులు సోమవారం జువ్విగూడెం గ్రామంలో బస్సులను అడ్డుకొని రాస్తారోకో నిర్వహించి ఆందోళనకు దిగారు. గాయపడిన విద్యార్థికి వైద్యం చేయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## పశు ఆరోగ్య గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-చివ్వెంల



మండలంలోని ఐలాపురంలో సోమవారం పశు ఆరోగ్య గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బోడపట్ల సునీత శ్రీనుప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, ఏడీ వెంకన్న, హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




అనుదినం జనస్వరం

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

## సూర్యాపేట

3

మంగళవారం 24 జనవరి 2023


## ప్రజాదరణ కోల్పోయిన బీజేపీ

నవతెలంగాణ-గరిడేపల్లి

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజాదరణ కోల్పోయిందని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి షేక్ యాకుబ్ అన్నారు.మండలపరిధిలోని రాయినిగూడెం ఆవాసం మంగాపురంలో సోమవారం ధరావత్ బూర అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ గ్రామసభలో ఆయన మాట్లాడారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ప్రజలను మభ్య పెట్టిన బీజేపీ ప్రభుత్వం ప్రజాభిమానాన్ని కోల్పోయారన్నారు.ఈ కార్యక మంలో మాజీ సర్పంచ్ రామస్వామి, ధరావత్ చిన్న, నాగేశ్వర్‌రావు, వెంకట్, సోమ్లా, సత్య, హేమ్లా, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## కంటి పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

నవతెలంగాణ-చివ్వెంల



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు కంటి సమస్యలతో బాధపడకూడదని ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు.సోమవారం తుల్జారావుపేట,చివ్వెంలలో కంటి వెలుగు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలోవైద్య సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ కార్డ్స్ ఆన్‌లైన్ కార్యక్రమం

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని హనుమయ్యగూడెం గ్రామపంచాయతీలో, ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ కార్డ్స్ ఆన్‌లైన్ కార్యక్రమాన్ని సర్పంచ్ సరిత ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రామస్తులందరూ ఈ కార్డులను ఆన్లైన్ చేయించుకొని, వైద్య సేవలు పొందాలని సర్పంచ్ సూచించారు.సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంచిస్పందన వచ్చిందని తెలిపారు.మండలకేంద్రంలోని సీఎస్‌సీ ఇంటర్నెట్ సెంటర్ వారు ఈ ఆన్‌లైన్‌ను ప్రజల చెంతకే తెచ్చి తమ గ్రామంలో చేయడం పట్ల గ్రామపంచాయతీ పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ఇంద్రారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెలవుదినంగా సేవాలాల్ మహారాజ్ జయంతి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని లంబాడీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ బాలునాయక్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క తండా గ్రామపంచాయతీలలో సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించాలన్నారు. మన రాష్ట్రంలో ప్రతి ఒక్క నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే సేవాలాల్ మహారాజ్ జయంతిని, భోగి బండారు కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సేవలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటిస్తే, గిరిజన ఉద్యోగులు,విద్యార్థులు,మేధావులు, సేవాలాల్ జయంతి పెద్ద పండుగలాగా చేసుకుంటారని తెలిపారు.అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లోనూ సేవలాల్ మహారాజ్ ఫొటో పెట్టుకోవాలని సర్పంచులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సేవలాల్ మహారాజ్ జయంతి కోసం ప్రతి ఒక్క జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు బడ్జెట్ కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లంబాడీ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు హరీష్‌నాయక్,సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు నర్సింహానాయక్, సేవాలాల్‌నాయక్, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంశక్తితో ఎదగాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



యువత స్వయంశక్తితో ఎదగాలని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలో గోపగాని రమేష్‌గౌడ్ ఏర్పాటుచేసిన శ్రీ దత్త ఎలక్ట్రానిక్స్ షాపును ప్రారంభించి మాట్లాడారు.యువత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా స్వయంఉపాధిలో రాణించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపగాని రమేష్‌గౌడ్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, గుణగంటి సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాడిపశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స

**నాగారం:** మండలపరిధిలోని ఈటూరు గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరాన్ని ఎంపీపీ కూరం మణివెంకన్న సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 71 పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణకు చికిత్స చేయించామన్నారు.పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరాల సరిత యాదగిరి, తుంగతుర్తి సహాయ సంచాలకులు రవిప్రసాద్, డాక్టర్ బత్తుల రవి, జేవీఓ నాగరాజు, ఎల్ఎస్ఏ మురళి,గోపాలమిత్ర సోమయ్య, మైత్రి రైతులు కడారి సోమయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## 'క్రీడలతో మానసికోల్లాసం'

నవతెలంగాణ-పెన్‌పహాడ్



క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.మండలపరిధిలోని అనంతారం గ్రామంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జీజేఆర్ కప్ క్రీడా పోటీలను సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్‌తో కలిసి ప్రారంభించారు. విద్యార్థులు క్రీడలలో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, మామిడి పరందములు, పొదిలనాగార్జున, ఆవులఅంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుములపురి శ్రీనయ్య,షరీఫ్ పాల్గొన్నారు.

## అధికారులు ఇచ్చిన సర్క్యులర్‌ను అమలు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్




జిల్లా అధికారులు ఇచ్చిన సర్క్యులర్‌ను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ అన్నారు.సోమవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న మండల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామపంచాయతీ కార్మికులందరికీ జనవరి 26న రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్సు, చెప్పులు, టవల్స్, కొబ్బరి నూనెల ఇవ్వాల్సిన సర్క్యులర్‌ను కలెక్టర్, డీఎల్‌పీఓ ఇచ్చినవి అమలు చేయాలని ఎంపీపీ చింతకవితారాధారెడ్డిని కోరారు. ఈ సమావేశంలో సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునగాల



మండలకేంద్రానికి చెందిన కోదాటి అంజయ్య ఇటీవల మృతి చెందారు.సోమవారం ఆయన దశదిన కర్మ జరిగింది.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన శాలివాహన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి రూ. 20 వేల ఆర్థికసాయం అందజేశారు. మృతుని కుటుంబసభ్యులు శాలివాహన వెల్ఫేర్ సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉడుంకృష్ణ, సిరికొండ శ్రీనివాస్, సిరికొండ అంతయ్య, పాలబిందెలగోవింద్, సిరికొండ గోవింద్ పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

బాలికలు బాలురతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని గానుగబండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నట్టే శ్రీనివాసరావు అన్నారు.బాలికా దినోత్సవం సందర్భంగా సోమవారం ఆ పాఠశాలలో అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో బాలికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహం ఏదోక రంగంలో ఆర్థికంగా స్థిరపడిన తర్వాతే చేసుకోవాలని, అలాగైతేనే పుట్టబోయే పిల్లలకు కూడా మంచి భవిష్యత్‌ను అందించగలమన్నారు.బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. 18 ఏండ్లు నిండిన తర్వాత వివాహం చేయాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ, టీచర్ త్రిపురం మణికుమారి, అంగన్వాడీ టీచర్స్ అమరారపు సత్యావతి, జంగం అనిత తదితరులు పాల్గొన్నారు.



# కాసరాబాద్, కేసారం గ్రామాలలో రూ.1.70 కోట్లతో అభివృద్ధి పనులు

- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

తెలంగాణ పల్లెల లో కనపడుతున్న అభివృద్ధి,25 యేళ్ళుగా పాలిస్తున్న మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో లేదని,మన పల్లెలలో ఉన్న వైకుంఠదామాలు, పల్లె ప్రకృతివనాలు, గుజరాత్ పల్లెలలో కనబడవని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని కాసరాబాద్, కేసారం గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రారంభం,పండుగ వాతావరణం నెలకొందన్నారు.ఆదివారం సాయంత్రం మొదటగా కాసరాబాద్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో గ్రంథాలయ భవనం,ఓపెన్‌జిమ్‌లను ప్రారంభించిన మంత్రి, కేసారం గ్రామంలో రూ.1.25 కోట్లతో నిర్మించిన అంగన్ వాడీ భవనం, గ్రామ పంచాయితీ భవనం, ఓపెన్ జిమ్‌లతో పాటు పల్లె దవాఖానలను, రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీహాల్ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ పల్లెలలో కనపడుతున్న అభివృద్ధి 25 ఏండ్లుగా పాలిస్తున్న ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో లేదన్నారు.గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభించడం సంతోషం గా ఉందన్నారు .పెన్షన్ లు, సంక్షేమ పథకాల కోసం ఒక్కో గ్రామానికి ప్రభుత్వం ఇస్తున్న నిధులు సంవత్సరానికి సుమారు 5 కోట్లకుపై మాటే అన్నారు.దేశంలో తెలంగాణ మినహా, 35 శాతం మంది ప్రజలు ఒక్క పూటనే తింటూ, మిగతా పూట పస్తులుంటున్నారన్నారు.ఎవరి పాలనలో మనకు లాభం జరిగిందో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు.40 ఏండ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన పాలకులతో ఒరిగిందేమీలేదన్నారు.8 ఏండ్లలోనే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని కొనియాడారు.ప్రజలకు ఏం చేశామో..ఏం చేస్తామో చెప్పే దమ్ముధైర్యం కాంగ్రెస్,బీజేపీలకు లేదన్నారు.గ్రామాల్లో ఇంకా ఆ జెండాలు పట్టుకుని తిరుగుతున్న నాయకులను ప్రజలే ప్రశ్నించాలన్నారు.కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం,మోసపోతే దగాపడ్తామన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎంపీపీ రవీందర్‌రెడ్డి,జెడ్పీటీసీ జీడిభిక్షం, జెడ్పీవైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, రమణారెడ్డి, మండలఅధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ముదిరెడ్డి సంతోష్‌రెడ్డి, నాగరాజు, గన్నారెడ్డి, ఆయా గ్రామాలసర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



## కల్లూరు ప్రాథమిక పాఠశాలలో భూమి పూజ చేసిన సర్పంచ్

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని కల్లూరు ప్రాథమిక పాఠశాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద విడుదలైన రూ.7 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణపనులకు సర్పంచ్ పల్లెపంగు నాగరాజు చేతులమీదుగా సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో కల్లూరు పాఠశాలను, గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని దీమా వ్యక్తం చేశారు.ఇప్పటివరకు పాఠశాలను సుమారు రూ.35 లక్షలతో అభివృద్ధి చేశామని, ముందు కూడా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ చలసాని మాధవరావు, కల్లూరు ఎంపీటీసీ నందిపాటి నాగవేణి గుర్వయ్య,ఉపసర్పంచ్ సిరికొండ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కోనపద్మ,స్కూల్ చైర్మెన్ అనంతుసైదులు,హెడ్‌మాస్టర్ బియ్యాలవెంకటనర్సయ్య,చెరువు చైర్మెన్ బుడిగె రంగయ్య,వార్డుసభ్యులు గజగంటి సంతోష, రెడపంగుఉపేంద్ర, కోదాటి కృష్ణయ్య, సిరికొండ సత్యం, యడవెల్లి సరిత, అంగన్‌వాడీ టీచర్లు భూదేవి,గజగంటి ప్రవీణ్,పల్లెపంగు పెద్దసైదులు,పల్లెపంగు బడిసైదులు,బుడిగెసోమయ్య,లకుమల్ల నాగరాజు, పర్వతం చంద్రగిరి,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుని కుటుంబానికి అండగా ఉంటా

- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని పొట్లపహాడ్‌కు చెందిన బందు సైదులు గుండెపోటుతో ఆదివారం మరణించగా విషయం తెలుసుకున్న మంత్రి జగదీష్‌రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకుని సైదులు మృతదేహానికి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.అంతకుముందు అనంతారం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు నాగార్జునసాగర్ కాలువలో పడి మృతి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మామిడి కల్యాణచక్రవర్తి అనారోగ్యంతో మృతి చెందిన బైరెడ్డి మట్టారెడ్డి, గార్లపాటి వెంకటరెడ్డి కుటుంబీకులను మంత్రి పరామర్శించారు. మంత్రి వెంట జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్,డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్, ఎంపీపీ నెమ్మాదిభిక్షం, జెడ్పీటిసి మామిడి అనిత అంజయ్య, మండల అధ్యక్షుడు దొంగరియుగంధర్, ఉపాధ్యక్షులు కొండ జానకిరాములుగౌడ్, జిల్లా నాయకుడు సముద్రాల రాంబాబు, సర్పంచ్లు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, చెన్ను శ్రీనివాసరెడ్డి, రామినేని పుష్పవతికృష్ణయ్య, రైసస అధ్యక్షులు పొదిల నాగార్జున తదితరులు ఉన్నారు.



## రాజకీయాల్లో ఆణిముత్యం అరిబండి లక్ష్మీనారాయణ

### మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-నేరేడుచర్ల

రాజకీయాల్లో ఆదర్శమూర్తిగా, నిస్వార్థ సేవకుడిగా రాజకీయ సేవలందించిన వ్యక్తి ఆరిబండి లక్ష్మీనారాయణ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే నలమోతు భాస్కరరావు అన్నారు.నేరేడుచర్లలో ఒక ప్రయివేట్ కార్యక్రమానికి హాజరైన సందర్భంలో నేరేడుచర్లలో ఆరిబండి మనువడు మాజీ సర్పంచ్ న్యాయవాది సుంకర క్రాంతికుమార్ అందించిన అరిబండి జీవితచరిత్ర పుస్తకాన్ని అందుకున్న అనంతరం మాట్లాడారు.అలాంటి ప్రజానాయకులు ఇప్పుడు అరుదుగా కనిపిస్తారని కొనియాడారు.ఆయన వెంట కలిసొచ్చిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి మాట్లాడారు.తనకు అరిబండితో అనుబంధం ఉందని, నిస్వార్థ సేవకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగండ్ల శ్రీధర్, కొనటంఆదిరెడ్డి, అనంత శ్రీనివాస్‌గౌడ్, కుంకుతిరుపతయ్య పెద్దపొంగు ఎలీషా, నందిపాటిహిందూజా, ఆకుల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోటార్లదొంగలను కఠినంగా శిక్షించాలి

- రాత్రిపూట గస్తీ పెంచాలి
- కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి

నవతెలంగాణ కోదాడరూరల్

జిల్లాలో పంట పొలాలకు నీరందించడం కోసం ఏర్పాటుచేసిన మోటార్లను ఎత్తుకెళుతున్న దొంగలను కఠినంగా శిక్షించాలని కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి ప్రభుత్వాన్ని సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.జిల్లాలో వరుస దొంగతనాలతో రైతులు,కౌలు రైతాంగం తీవ్ర నిరాశతో కుంగిపోతున్నారని పేర్కొన్నారు.ఎన్నెస్పీ కెనాల్ ముత్యాల బ్రాంచి కాలువలపై కరెంటు మోటర్లతో వ్యవసాయం చేస్తున్న రైతులను టార్గెట్ చేస్తూ రాత్రివేళలో కరెంటు మోటార్లను ఎత్తుకెళ్తున్నారని విమర్శించారు.కొంతకాలం నుండి కోదాడ నియోజకవర్గపరిధిలోని చిలుకూరు మండల పరిసర ఎన్నెస్పీ కాల్వకట్టల మీద మోటార్ల దొంగతనాలు, హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో సింగారం, అమరారం తదితర గ్రామాలలో మోటర్లు , పట్టపగలే ట్రాక్టర్ బ్యాటరీలు దొంగతనాలు చేస్తూ రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారన్నారు.ఈ విషయమై మండల పరిధిలోని పలు స్టేషన్లలో ఫిర్యాదులు ఇచ్చామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 15 రోజుల కింద రామలక్ష్మీ పురం గ్రామానికి చెందిన బుడిగ సాయిలు, వెంగళ్రెడ్డి,రాంరెడ్డి మోటార్లను గుర్తు తెలియని దొంగలు అపహరించారని విమర్శించారు.అంతేకాకుండా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం రైతు దొండపాటి శంభిరెడ్డి ,ఎన్ఎస్పీ కాల్వ కట్టమీద ట్రాక్టర్‌ఆపి పొలంలో యూరియా చల్లుతుండగా పట్టపగలు 12 గంటల సమయంలో బ్యాటరీ దొంగలించారు.అట్లాగే అమరారం గ్రామంలో ట్రాక్టర్ సంబంధించి కల్టివేటర్ ఆఫ్ కేజీ వీలుసులు దొంగిలించారని పేర్కొన్నారు.హుజూర్‌నగర్ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద ఎన్నెస్పీ ముత్యాలబ్రాంచి కాలువ మీద రామలక్ష్మి పురం హుజూర్‌నగర్‌కు చెందిన రైతులవి గతంలో పదుల సంఖ్యలో మోటర్లు, మందుల కట్టలు పోయాయన్నారు.ప్రస్తుతం మండలపరిధిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఎన్నెస్పీ ముత్యాల బ్రాంచి గణపవరం ఎల్ 5 మేజర్‌పై గుర్తుతెలియని దొంగలు మోటార్‌ను ఎత్తుకెళ్లారన్నారు. ఇట్లాంటి దొంగతనాలతో రైతులు వ్యవసాయం చేయుటకు జంకుతున్నారు. కావున వీటన్నింటిని ప్రభుత్వము పరిగణనకు తీసుకొని రాత్రి వేళలో ఎన్ఎస్పి కాలువ కట్టమీద పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి అట్లాగే మెయిన్ కెనాల్ అక్కడక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి రైతులకు నష్టం జరగకుండా జిల్లా మంత్రి, కలెక్టర్ , ఎస్పీ చొరవ తీసుకొని ,ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ దొంగతనాలను అరికట్టేందుకు కృషి చేయవలసిందిగా కోరారు.

## 30, 31వ తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ఈనెల 30,31వ తేదీల్లో ఢిల్లీలో జరిగే సెమినార్‌ను జయప్రదం చేయాలని యువజన సమితి జిల్లా అధ్యక్షుడు మల్లయ్యయాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్ అన్నారు.సోమవారం ఆయన చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్య ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని, మన ఉద్యోగాలు మనకే దక్కుతాయని అనుకున్నప్పటికీ ఆచరణలో సాధ్యం కావడం లేదని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తిస్థాయిలో పూర్తి చేయ లేదన్నారు.రాష్ట్రంలో అప్పులుమాత్రం రూ.3లక్షలకోట్లకు పైచిలుకు పెరిగాయన్నారు. అయినప్పటికీ ఆశించిన అభివృద్ధి లేదన్నారు. అప్పులు చేయడం అవినీతికి పాల్పడడం రాష్ట్ర ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు.కృష్ణాజలాల్లో వాటా ఎంతనో నేటికీ రాష్ట్ర ప్రభుత్వం తేల్చుకోలేకపోయిందన్నారు.ఈ కార్యక్రమంలో సురేష్, చందు, కిరణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వాస్పత్రిలో సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం

- తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి
- ప్రభుత్వాస్పత్రిని 100 పడకలకు పెంచాలి
- అవుట్‌సోర్సింగ్ కార్మికురాలు ఉషా కుటుంబానికి న్యాయం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రభుత్వాస్పత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆస్పత్రి స్థాయిని వంద పడకులకు పెంచే వరకు తాము ఉద్యమిస్తామని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు హెచ్చరించారు.సోమవారం పట్టణంలోని పబ్లిక్‌క్లబ్‌లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు, ఎమ్మెస్ కళాశాల అధినేత, కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, బీఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యులు పిల్లుట్ల శ్రీనివాస్, ఎంఎస్‌పీ డివిజన్ కన్వీనర్ ఏపూరి రాజు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యుడు ఉదయగిరి డిమాండ్ చేశారు. పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్న సమయంలో 30 పడకలుగా ఉన్న ఆస్పత్రిని 100 పడకలకు మార్చాల్సింది పోయి 15 పడకలకు తగ్గించడం బాధాకరమన్నారు.అనేక ఏండ్లుగా అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులను అర్థాంతరంగా తీసివేయడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఉష అనే కార్మికురాలు ఉపాధి పోయిందని బాధతో ఆత్మాహత్యాయత్నం చేసుకుని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నదన్నారు.ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని చెప్పి నేటి వరకు చేయకపోగా పనిచేస్తున్న కార్మికులను తొలగించడం పట్ల వారు ఉపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.ప్రభుత్వ వెంటనే ఆస్పత్రిలో ఉన్న సమస్యలను పరిష్కరించి కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకునేంతవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జె.నర్సింహారావు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, గంటా నాగరాజు సామాజిక కార్యకర్తలు పొడుగు హుస్సేన్, కుదరవెల్లి బసవయ్య, షేక్‌మునీర్, ఎల్‌హెచ్‌పీహెచ్ జిల్లా అధ్యక్షులు బానోతు బాబునాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి వడ్డేపల్లి కోటేశ్వరరావు, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కందుకూరి ఉపేందర్, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు కందులవీరబాబు, పాతకోట్ల శ్రీనివాస్, పిడతల శంకర్, పాలెరాము, చింతల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలకేంద్రంలోని చింతబండ ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రాన్ని రాష్ట్ర ఐఈ కో-ఆర్డినేటర్ రాములు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా పాఠశాలలో నిర్వహించే అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించారు.వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలోని విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి సామర్థ్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జ్యోత్స్న, పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
మంగళవారం 24 జనవరి 2023



పెరిగిన పెట్టుబడులతో సతమతమవుతున్న అన్నదాతను సాగు చేసిన పంటలకు చీడపీడలు ఆవరించి కుదేలు చేస్తున్నాయి. ఏ యేటి కాయేడు పెరిగిన పెట్టుబడులతో పాటు చీడపీడలు పెరిగి మరింత ఆర్థిక నష్టాలకు గురిచేస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు . మండలంలో ఈ రబీ సీజన్ లో రైతులు సాగు చేసిన వరి చేలు మొగి పురుగు,సల్ఫైడ్ ఇంజూర్ వంటి తెగుళ్ల బారిన పడ్డాయి.

# తెగుళ్ల బారిన వరి చేలు

- ఆర్థిక నష్టాలకు గురవుతున్న అన్నదాతలు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండలంలో 31 గ్రామపంచాయతీలు 14 రెవిన్యూ గ్రామాలు ఉన్నప్పటికీ 6000 నుంచి 7000 ఎకరాల్లో వరి సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు అంటున్నారు. ఇప్పటికే రైతులు రెండు నెలల నుంచి వరిని నాట్లు వేస్తున్నారు.ఇప్పటివరకు ఐదువేల ఎకరాలకు పైగా నాట్లు వేసినట్లు తెలుస్తుంది. నాటేసిన వరిచేండ్లు కోలుకోకుండా ఎర్రబారి ఎండిపోతున్న పరిస్థితి కనబడుతుంది.దీంతో రైతులు తమ పంటలను రక్షించుకోవడం కోసం పడుతున్న తపన ఇంత అంత కాదు. సాగు చేసిన వరి చేనుకు రోగ నివారణ మందులను పిచికారి చేసి ఆర్థిక నష్టాలకు గురవుతున్నారు.అయినా చేలు కోలుకోకుండా ఎర్రబారడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఇందుకు ప్రధాన కారణం ఈ ప్రాంతం రైతులు ఉపయోగించే అడుగు మందులే అంటున్నారు. సేంద్రియ ఎరువులను వాడకుండా అతిగా రసాయనిక ఎరువులను వాడడమే ఇందుకు కారణం అంటున్నారు. వరి సాగుకు.20-20-0-23 వంటి అడుగు మందులు వరిచేలకు అణువు కావని చెప్తున్నప్పటికీ రైతులు వీటిని ఉపయోగిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు అంటున్నారు.ఈ అడుగు మందులో అధిక మొత్తంలో సల్ఫైడ్ ఉండడం వల్ల భూమి గుల్లగా మారి వరి చేలు సల్ఫైడ్ ఇంజూర్ బారిన పడుతున్నాయని అధికారులు అంటున్నారు.దీనికి తోడు అధిక మొత్తంలో రసాయనిక ఎరువులు వాడడం వల్ల భూమిలో సూక్ష్మ పోషకాలు దెబ్బతిని ఊస తిరుగుడు,మొగిపొరుగు ఒంటి రకరకాల రోగాలు వరి చేలను వ్యాపిస్తున్నట్లు అధికారు చెప్తున్నారు.

**గుళికలు వేసి నివారించుకోవాలి**

**ఉమారాణి మండల వ్యవసాయ అధికారిని**



మండలంలో వరి చేలు రోగాల బారికి గురవుతున్నట్లు తన దృష్టికి వచ్చింది. రైతుల పొలాలను పరిశీలించాను. రైతులకు తగు సూచనలను సైతం చేశాను.నాటు వేసుకునే పది రోజుల ముందే నారుకు గుళికలు వేసుకోవాలి.నాటు వేశాక 18 నుంచి 20 రోజుల్లో మరోసారి గుళికలు వేసుకోవాలి.ఇలా చేయడం వల్ల రోగాలను ముందుగానే అరికట్టుకోవచ్చు.ఇప్పటికే చీడపీడలకు గురైన వరి చేలకు తడి ఆరబెట్టాలి.రోజు తప్పించి రోజు పాత నీళ్లను తీసివేసి కొత్తనీళ్లను పారించాలి. ఇలా చేయడం వల్ల ఎర్రబారిన వరి చేలను దారిలోకి తెచ్చుకోవచ్చు.

**రెండు నెలలు అవుతున్న తేరుకోవడం లేదు**

**కౌలు రైతు బోయిని నరసింహ నారాయణపురం**



నాటు వేసిన వరి చేను అంత చనిపోతుంది. నాటు వేసి రెండు నెలలు గడుస్తున్న చేరుకోవడం లేదు. ఎకరానికి పదివేల చొప్పున 5 ఎకరాలు కౌలుకు తీసుకున్న దున్నకానికి రూ.35వేలు,నాటు చేసినందుకు కూళ్ళ రూ.30వేలు,అడుగు మందులకు రూ.18వేలు,యూరియాకు రూ.5వేలు, గుళికలకు రూ.5వేలు, కలుపు నివారణ మందు పిచికారికి రూ.10వేలు మొత్తం లక్షకు పైగా ఖర్చులు వెచ్చించిన ఫలితం లేకుండా పోతుంది. కవులు చెల్లించే పరిస్థితి కనబడడం లేదు.

**రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి**

**ఏపూరి సతీష్ నారాయణపురం రైతు**



సాగు చేసిన పంటలు రోగాల బారిన పడ్డయి పెట్టుబడులు పెరిగిపోయినయి గిట్టుబాటు ధర లేకపాయే రైతు ఎట్లా బతకాలి తీసుకున్న అప్పులు మాఫీ కావాయే మళ్లీ అప్పిచ్చే దిక్కు లేకపోయే వడ్డీల భారం ఎక్కువాయే మనస్తాపం చెందే పరిస్థితి రైతుకు దాపురించింది. ప్రభుత్వం ఆదుకుంటే తప్ప రైతుకు మనస్థాపం లేదు. ప్రభుత్వం స్పందించి కనీసం పెట్టుబడులైన ఇప్పించాలి

## ఏజీపీగా బొబ్బల కేశవరెడ్డి

నవతెలంగాణ - భువనగిరి



అదనపు ప్రభుత్వ న్యాయవాది (ఏజీపీ)గా బొబ్బల కేశవరెడ్డి ని తెలంగాణ ప్రభుత్వం నియామకం చేసింది. ప్రభుత్వ ఆస్తుల గురించి భువనగిరి, ఆలేరు కోర్టులలో కేసులను వాదించనున్నారు. ఈ పదవి మూడేండ్లు కొనసాగుతుంది. కలెక్టర్ పమేలా సత్పతిని జీవో కాపీని అందజేశారు. కేశవరెడ్డి న్యాయవాదిని ఏజీపీగా నియమించడం హర్షించదగ్గ విషయమని భువనగిరి బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ని మర్యాదపూర్వకంగా కేశవరెడ్డి కలిసి పరిచయం చేసుకున్నారు. కేశవరెడ్డి ని నియమించడానికి సహకరించిన జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ప్రజా ప్రతినిధులకు,బార్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మోటకొండూరు గ్రామ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ -భువనగిరి రూరల్/మోటకొండూరు



గ్రామపంచాయతీ నిధులలో అవకతవకలకు పాల్పడిన మోటకొండూరు గ్రామ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్,తోటి సభ్యుల తోటుకలిసి సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల నుండి ఇటీవల ఇంటి బిల్లు,నల్ల బిల్లు వసూలు చేసి ఎస్ టి ఓ యందు జమ చేయలేదని, ఈ జి ఎస్ నిధులు నాట్ ఫైల్ లేకుండా తన సొంత అవసరాలకు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. .గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సర్పంచ్ భర్త తన రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుతున్నారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వారిలో ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్ తో పాటు,వార్డు సభ్యులు సిద్దమ్మ మహేందర్, ప్రమీల,రేగు ప్రభాకర్ ఉన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్



పురపాలక సంఘంలో సోమవారం వివిధ కాలనీలో సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం చెక్కులు పంపిణీ చేశారు. కె లింగం గౌడ్‌కు రూ.42,500, జి వెంకటేష్ 57,500, సిహెచ్ భరత్ కుమార్ రూ.60వేలు, జి బాల మణికంఠకు రూ.60వేలు ఎండి జావిద్ రూ.60వేలు, మల్లయ్య రూ.60వేలు, పోచమ్మ 30వేలు మొత్తం రూ.3,70,000 చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ఇన్‌చార్జ్ మాజీ సర్పంచ్ దాసి సంతోష్, మూడో వార్డు కౌన్సిలర్ బేతి రాములు, యాదాద్రి జిల్లా ఆర్ టి ఏ మెంబర్ పంతం కృష్ణ, బాలరాజ్, పత్తి వెంకటేష్,, కొలుపుల హరినాథ్, దుర్గేష్, ముదిగొండ శ్రీకాంత్, ఎండి ఫయాజ్, దయ్యాల సంపత్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ- భువనగిరిరూరల్



రాబోయే గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బస్వాపురం నందు విద్యార్థులకి క్రీడల పోటీలను ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ సోమవారం ప్రారంభించారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎలక్ట్రికల్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్తూరి మంజుల శ్రీశైలం, ప్రధానోపాధ్యాయులు శశికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యాదాద్రిశుని కృపతోనే ఈ స్థాయికి వచ్చా

- మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కృపతోనే తాను ఈ స్థాయికి వచ్చానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తాను 40 ఏండ్లుగా లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోంటున్నానని తెలిపారు. లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని గతంలో పాలకులు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం వందల కోట్లు పెట్టి సీఎం కేసీఆర్ అభివృద్ధి చేశారని కొనియాడారు. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చినందున పార్టీ దేశ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలని కేసీఆర్ దేశంలో ఉన్నత స్థాయి పదవిలో ఉండాలని తాను నరసింహ స్వామిని వేడుకున్నానని తెలిపారు.



## జూలూరు పీఏసీఎస్‌లో ..
## అవినీతికి పాల్పడ్డ చైర్మెన్, సీఈఓ లపై చర్యలు తీసుకోవాలి

-అక్రమాలకు పాల్పడిన రూ.44 లక్షలు రికవరీ చేయాలి

30లోపు చేయకపోతే ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన చేపడుతాం

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

జూలూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో అవినీతికి పాల్పడ్డ చైర్మెన్, సీఈవో లపై చట్ట పరమైన చర్యలు తీసుకొని, చైర్మెన్ పదవు నుండి సీఈవో ను ఉద్యోగం నుండి తొలగించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ మండల కార్యాలయంలో మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు అందెల జ్యోతి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు నేడు అవినీతి కేంద్రాలుగా మారుతున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. జూలూరు పీఏసీఎస్‌లో అప్పులకు రైతులు వడ్డీలు చెల్లిస్తుంటే ఆ వడ్డీలను కూడా సొసైటీ ఖాతాలో జమ చేయకుండా అవినీతికి పాల్పడడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. రైతుల సొమ్మును జాగ్రత్తగా కాపాడి వారిని అన్ని విధాల ఆదుకోవాల్సిన చైర్మెన్, సీఈవో అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు వివిధ కంపెనీల, సంస్థల నుంచి కొనుగోలు చేసినప్పుడు అధిక బిల్లు పెట్టడం బిల్లులు మార్చి మార్చి పెట్టడం దీనితో పెద్ద మొత్తంలో అవకతవకలకు పాల్పడ్డారని డైరెక్టర్ల సంతకాలు లేకుండా తీర్మానాలు లేకున్నా ఎట్లా డబ్బులు తీస్తారని, జూలూరులో చిన్న ఫ్లాట్ ఫాం నిర్మాణంలో కూడా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. ఇప్పటికైనా మొత్తం జూలూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకొని, అవకతవకలకు పాల్పడిన రూ. 44 లక్షలు రికవరీ చేయాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నెలికంటి జంగయ్య, నోముల కృష్ణారెడ్డి, కలుకూరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## 27న ప్రాజెక్ట్ ఆఫీసుల ఎదుట అంగన్వాడీల ధర్నా

- సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో గ్రాట్యుటి అమలు చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ - భువనగిరి



సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో రిటైర్ అయిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు గ్రాట్యుటి చట్టాన్ని అమలుచేసి, చివరి నెల వేతనంలో సగం వేతనం పెన్షన్ గా నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సుందరయ్య భవన్ లో జరిగిన అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటి సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా డిడబ్ల్యూఓ కృష్ణవేణికి 27 న ప్రాజెక్ట్ ల ముందు చేసే ధర్నాకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్రం పెంచిన వేతనాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న మూడు నెలల ఏరియర్స్ ను చెల్లించాలని డిమాండ్ చేశారు. 2017 నుండి పెండింగ్ లో ఉన్న టిఏ, డిఏ లను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న, చిలువేరు రమాకుమారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉదయభాగ్య, నాయకులు అరుణ, శోభ, ప్రమీల, విజయలక్ష్మి, వసంత, సునిత, కల్పన, జయమ్మ, కళ్యాణి, కవిత, రాణి పాల్గొన్నారు.

## సీసీరోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో శ్రీ కనకదుర్గా దేవాలయం ముందు రాష్ట్ర ప్రభుత్వవిప్పు, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆలయ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ ఉపాధ్యక్షులు నీలం వెంకటస్వామి, కోశాధికారి బేతి రాములు ఇతర సభ్యులు పాల్గొన్నారు.





## భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని మానవహారం

నవతెలంగాణ - భువనగిరి

భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును కాపాడు కోవాలని భావప్రకటన స్వేచ్ఛ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు,అభ్యుదయవాదులు,నాస్తికులు,హేతువాదులు,అంబేద్కర్ వాదులపై జరుగుతున్న మతోన్మాద మూకల దాడులను ఆరికట్టాలని నిరసిస్తూ రాష్ట్ర స్వేచ్ఛ జేఏసీ రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా పలు నినాదలు చేశారు. ఈ కార్యక్రమంలో పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం , దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామ చంద్రయ్య, సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు కల్లూరి మల్లేశం, చంద్రారెడ్డి, దాసరి పాండు, డీటీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సీపీఐజిల్లా సమితి నాయకులు ఏశాల అశోక్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బట్టుపల్లి అనురాధ, ప్రజా సైన్స్ వేదిక జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ప్రజా నాట్యమండలి కార్యదర్శి ముత్యాలు, ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు దొడ్డి యాదయ్య, ఇంజ మహేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సీపీఐ(ఎం) కార్యదర్శి మాయ కృష్ణ, డీటీఎఫ్ నాయకులు శ్రీనివాసచార్యులు, బాలనర్సయ్య, చిన్నయ్య, నాయకులు కనుకుంట్ల పాండు, నాయకులు భగవాన్, కల్యాణ్, బట్టు నర్సింగరావు, పిన్నింటి స్టాన్లీ, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి బీఆర్ఎస్ పాలన అవసరం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- రామన్నపేట



మతం పేరుతో దేశ ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొడుతూ దేశాన్ని అస్థిరపాలు చేయడానికి కుట్ర పన్నుతున్న బీజేపీ పాలనను అంతం చేసి, దేశ ప్రజలను సంక్షేమం వైపు నడిపించడానికి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని దేశ ప్రజలు ఎంతగానో కోరుకుంటున్నారని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన నేను సైతం కార్యక్రమంలో పాల్గొని రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను చౌటుప్పల్ ఏసీపీ ఉదయ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. మండల కేంద్రంలో రూ.30 లక్షల నిధులతో పలుచోట్ల నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని సుభాష్ సెంటర్‌లో సుభాష్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే పార్టీ బీఆర్ఎస్ ఒక్కటే నన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు గుత్తా నరసింహారెడ్డి, ముత్యాల సుజాత, రేఖ యాదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, నాయకులు పున్న జగన్మోహన్, అంతటి రమేష్, పోతురాజు సాయికుమార్, ఆమేర్, తదితరులు పాల్గొన్నారు.

## భావ ప్రకటన స్వేచ్ఛ కు విఘాతం కలిగిస్తున్న మతోన్మాదులను శిక్షించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ -తుర్కపల్లి



భారత రాజ్యాంగం కల్పించిన భావ స్వేచ్ఛ ప్రకటనకు భంగం కలిగిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న మత ఉన్మాదులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం మండల విస్తృత స్థాయి సమావేశం ముల్కలపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన నుండి ప్రజాస్వామిక వాదులపై దాడులు పెరిగాయని విమర్శించారు.నిజామాబాద్ జిల్లా కోటగిరిలో దళిత ఉపాధ్యాయులు మల్లికార్జున్ పై చందాలు ఇవ్వలేదని దాడి చేయడం బూతులు తిడుతూ ఊరేగింపు చేసి బలవంతంగా బొట్టు పెట్టడం భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 25 నుండి 28 ని ఉల్లంగించడమేనని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని హేళన చేసే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మతోన్మాదుల విధానాలకు వ్యతిరేకంగా పని చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కొక్కొండ లింగయ్య, తూటి వెంకటేశం లు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, నాయకులు గుండబోయిన వెంకటేశం, మాతయ్య,దార్ల దుర్గయ్య, పెంటయ్య, నాగరాజు, కర్ణాకర్ , మంత్రి నరసింహ మాధవి, రాములు, పోచమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

## గీత కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

గీత కార్మికులు తాటి చెట్ల నుండి ప్రమాదవశాత్తు కిందపడి మరణిస్తున్నారని గీత కార్మిక కార్పొరేషన్ లోన్ ఇన్‌చార్జి పాముగుంట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో తాటి చెట్లు ఎక్కి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య జిల్లా అధ్యక్షులు రాగిరి కిష్టయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షులు మారగొని అశోక్, ప్రధాన కార్యదర్శి అంతటి అశోక్, నాయకులు భక్తుల లక్ష్మయ్య, శంకరయ్య యాదయ్య, పల్లె మల్లయ్య జంగయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో సిల్క్ నగర్ చెందిన నిరుపేద పద్మశాలి చేనేత కార్మికుడు భేతి వెంకటేష్ భార్య భేతి లావణ్య మృతిచెందింది. జాతీయ చేనేత ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మృతురాల కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి పాశికంటి శ్రీనివాస్ , గుజ్జ అశోక్ , ఎలగందుల సిద్ధులు , రాష్ట్ర మీడియా కార్యదర్శి పెంట బాలరాజు , మాజీ సర్పంచ్ చింతకింది మురళి , దాసి సంతోష్ , చిట్టిమిల్ల ఉదయ్ , నర్సింహులు , వెంకటేష్ పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ - చౌటుప్పల్‌రూరల్

మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రతినెలా బిల్లులు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాష అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చౌటుప్పల్ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు పెరిగినా కూడా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే రేట్లు పెంచకపోవడం తగదన్నారు. సబ్సిడీపై గ్యాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొజ్జ బాలయ్య, నాయకులు కొంతం శ్రీనివాస్ రెడ్డి, వరలక్ష్మి, అనిత, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల హద్దులను ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ- వలిగొండరూరల్

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ శివారు సర్వేనెంబర్ 41ని సర్వే చేసి అరూరు, వెంకటాపురం, గంగాపురం, లింగరాజుపల్లి గ్రామాల హద్దులను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం స్థానిక తహసీల్దార్ గణేష్ నాయక్ కు వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల హద్దులు కచ్చితంగా ఉండకపోవడంతో ఆయా గ్రామాల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు స్పందించి సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేసి రైతుల సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ క్రీడలు

**నవతెలంగాణ-ఆత్మకూరుఎస్**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వపాఠశాలల్లో జీజేఆర్ కప్ క్రీడలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. ఆయా గ్రామాల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు ప్రారంభించగా మంత్రి జగదీశ్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి ఏపూర్‌లో మండల స్థాయి గట్టికల్ పాఠశాలస్థాయిలో నిర్వహిస్తున్న క్రీడలను పరిశీలించారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తూడి నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్, ఎంఈఓ ధారాసింగ్, జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డి,కొణతం సత్యనారాయణరెడ్డి,స్థానిక సర్పంచులు సానబోయిన రజిత సుధాకర్, బచ్చలకూరి సాలమ్మ భిక్షం, ఎంపీటీసీ దామిడి మంజుల శ్రీనివాస్,ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, వెంకటేశ్వర్లు, విజయ్ షేక్ బషీరుద్దీన్, ఎస్ఎంసీ చైర్మెన్ మధుసూదన్, ఎండి.బాబా పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**నవతెలంగాణ-అర్వపల్లి**



ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లంపల్లి గ్రామానికి చెందిన గద్దగూటి తులసీదాసు (45) తన ఇంటిపైకి వెళ్లి దిగుతుండగా మెట్లపై నుండి ఆకస్మాత్తుగా జారి పడడంతో తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య, కూతురు ఉన్నారు.ప్రస్తుతం మృతుడు టీఆర్ నైన్ యూట్యూబ్ ఛానెల్‌లో రిపోర్టర్‌గా పని చేస్తున్నాడు. అతని మృతి పట్ల స్థానిక రిపోర్టర్లు సంతాపం తెలిపారు.

## కార్మికులందరూ ఐక్య పోరాటాలు చేయాలి

**నవతెలంగాణ-తిరుమలగిరి**

కేంద్ర, రాష్ట్ర అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులందరూ ఐక్య ఉద్యమాలు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ అన్నారు. సోమవారం తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో 'కార్మిక చట్టాలు- సంక్షేమ పథకాలు'అమలుపై నిర్వహిస్తున్న జిల్లా కార్మిక సదస్సు పోస్టర్‌ను కార్మికులతో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా నాయకులు వేర్పుల కర్నాకర్, ఐఎఫ్‌టీయూ నాయకులు ముజ్జిగ వెంకటేశ్వర్లు, సోమేష్, నరేందర్, లింగయ్య, సోమయ్య, బాలాజీ, మల్లయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధమానుకోటలో వాసవి మాత ఆత్మార్పణ వేడుకలు

**నవతెలంగాణ-నాగారం**

మండలంలోని వర్ధమానుకోట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం ఆలయ అర్చకులు అమ్మవారి యొక్క ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో వాసవి కన్యకాపరమేశ్వరి కి ప్రత్యేక పూజలు, హోమం, 300 మంది గ్రామస్తులకు అన్నదాన చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు బి.సత్యసాయికుమార్, ధర్మకర్తలు అధ్యక్షుడు గుండా కిషోర్, సోమరాములు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, గుండావెంకటేశ్వర్లు, గుండామురళి, గుండాప్రభాకర్, ప్రేమ్‌చంద్, గుండా సంతోష్, వైశ్య బృందంసభ్యులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ని ఆదర్శంగా తీసుకోవాలి

**నవతెలంగాణ-సూర్యాపేట**

చరిత్రలో దేశం కోసం తన ప్రాణాలకు సైతం లెక్కచేయ కుండా పోరాడిన వాళ్లలో సుభాష్ చంద్రబోస్ కూడా ఒకరని,ఆయన్ను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ జిల్లా అధ్యక్షులు చామకూరి మహేందర్ అన్నారు.సోమవారం స్థానిక ప్రభుత్వజూనియర్ కళాశాలలో జరిగిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధరావత్ తరుణ్, మధ్యల వంశీ, లావూరివాసు, ధరావత్ దినేష్ పాల్గొన్నారు.

## 'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-తిరుమలగిరి**

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రమణారెడ్డి అన్నారు.సోమవారం మున్సిపల్‌కేంద్రంలోని పీహెచ్‌సీలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సీహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మిర్యాలలో బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు నిర్ణయం

**నవతెలంగాణ-నూతనకల్**

మండల పరిధిలోని మిర్యాల గ్రామంలోబొడ్రాయి, ముత్యాల అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనకు నిర్ణయించామని ఆ గ్రామసర్పంచ్,పీఏసీఎస్ చైర్మెన్ కనకటి సునీతవెంకన్న అన్నారు.సోమవారం వేద పండితుల నడుమ గ్రామ పెద్దల సమక్షంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం తేదిని 9.3. 2003 న నిర్ణయించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొని కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేసుకుని దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, దేవాలయ కమిటీ చైర్మెన్ కనకటి పల్లవెంకన్న, ఉపసర్పంచ్ మన్యం రమేష్, బీఆర్ఎస్ గ్రామఅధ్యక్షుడు పెద్దింటి మధు, గ్రామస్తులు మన్యం శంకర్, మన్యం సైదులు, సోమన్న, శ్రీకాంత్, శ్రావణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల కోసం రోగుల పడిగాపులు

- **సమయపాలన పాటించని వైద్యాధికారులు, సిబ్బంది**

**నవతెలంగాణ-చివ్వెంల**

మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రోగులు వైద్యుల కోసం పడిగాపులు పడాల్సిన దుస్థితి నెలకొంది.వివరాల్లోకి వెళితే మండలకేంద్రంలో గల ప్రాథమికఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం ఉదయం 9:40 గంటల సమయం అయినప్పటికి వైద్య కేంద్రంలో వైద్యాధికారితో పాటు కనీసం వైద్య సిబ్బంది కూడా లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**సమయపాలన పాటించని వైద్యాధికారులు, సిబ్బంది..**

మండలకేంద్రంలోని సూర్యాపేట -ఖమ్మం ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది సమయానికి విధులకు హాజరు కాలేదంటే.. మారుమూల ప్రాంతంలో వైద్య కేంద్రాల పరిస్థితి ఎలా ఉంటుందో వేరేగా చెప్పాల్సిన అవసరం లేదు. వైద్యాధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించకపోవడం వల్ల హాస్పిటల్‌కు వచ్చిన రోగులు పడిగాపులు కాస్తూ అవస్థలు పడుతున్నారు. చేసేదిలేక తప్పనిసరి పరిస్థితుల వలన ప్రయివేట్‌ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా విధుల నిర్వహణ ఉందని, పలు సందర్భాల్లో ప్రజలు ఆగ్రహం, అసహనం వ్యక్తం చేస్తున్నప్పటికి వైద్యాధి కారులు, సిబ్బందిలో మార్పు రావడం లేదని ఆరోపిస్తున్నారు.



**ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం..**

వైద్య పరిస్థితులు మెరుగు పడాలంటే.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండాలి.కానీ చివ్వెంల మండలంలో అందుకు విరుద్ధం. వైద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడమే మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది ఇలా వ్యవహరిస్తున్నారని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.జిల్లాకేంద్రానికి సమీపంలో ఉన్న జిల్లా వైద్యాధికారి అందుబాటులో ఉన్నప్పటికీ వైద్య అధికారుల పర్యవేక్షణ లోపించిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అంత జిల్లా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు ఆరోపిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ముందుకెళ్తుంటే మండల వైద్యాధికారులు మాత్రం ప్రజలకు వైద్యసేవలను అంతంతమాత్రంగా అందిస్తున్నారు. ప్రభుత్వ వైద్యం అందించడంలో అధికారుల మొండివైఖరి, నిర్లక్ష్యాన్ని ప్రజలు ఘాటుగా విమ ర్శిస్తున్నారు.వైద్యాధికారులు మరియు సిబ్బందిలో మార్పు రానంత వరకు సామాన్య ప్రజానీకానికి ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగానే మిగులుతుంది.

**కలెక్టర్ సారు దృష్టి పెట్టాలి..**

జిల్లాలో మెరుగైన వైద్య సేవలు ప్రజానీకానికి ప్రభుత్వ వైద్యాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రజా వైద్య విధానంపై కలెక్టర్ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.చివ్వెంల మండల వైద్యాధి కారుల పనితీరులో మార్పు తీసుకువచ్చేలా కలెక్టర్ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



**సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకుంటాం**
**డీఎంహెచ్ఓ కోటాచలం**

వైద్య సిబ్బంది ఉదయం 9గంటల నుండి 4గంటల వరకు విధులు నిర్వహించాలి.సరైన సమయానికి విధులకు హాజరు కాకపోతే చర్యలు తీసుకుంటాం.

## మహోన్నత వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్

**నవతెలంగాణ-గరిడేపల్లి**

ఆజాద్ హిందూ ఫౌజ్ సైన్యాన్ని స్థాపించి బ్రిటీష్ వారి గుండెల్లో మరఫిరంగులు మోగించిన మహోన్నత వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్ కొనియాడారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా స్ఫూర్తి యువజన సంఘం అధ్యక్షుడు అనంతు కరుణాకర్‌గౌడ్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని బోస్ ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షులు రాంపైదులు, చామకూరి అంజి, కదురు ఉదయ్, సురభి వీరబాబు, బచ్చలకూరి రామదాసు, ఆదివాసీ నాయకుడు మాదిని రామ్మూర్తి, స్ఫూర్తి యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు శిబిరం ప్రారంభం

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

మండలపరిధిలోని లింగాల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం సర్పంచ్ మామిడి వెంకన్న ప్రారంభిం చారు.ఈ సందర్భంగా కోఆర్డినేటర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మొదటిరోజు శిబిరంలో 140 మందికి పరీక్షలు నిర్వహించా మన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేష్, కార్యదర్శి రమేష్, డాక్టర్ స్వాతి, సిబ్బంది వెంకటరత్నం, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆర్థికసాయం అందజేత

**నవతెలంగాణ-చివ్వెంల**

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి (జి)కి చెందిన 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు వల్లభాపురం గ్రామానికి చెందిన జ్యోతి ప్రమాదవశాత్తు రెండు కాళ్లు కోల్పోవడంతో సోమవారం రూ.10 వేల ఆర్థికసాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో శైలజ, భరత్, సావిత్రి, లింగరాజు, మంగమ్మ, మోహన్‌బాబు, లక్ష్మీప్రసాద్, పిట్ట రాంరెడ్డి పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యవాదులపై దాడులను ఖండించాలి

**నవతెలంగాణ-ఆత్మకూరుఎస్**

ఉపాధ్యాయులు,ప్రజాస్వామిక వాదులు, అంబేద్కరిస్టులు,నాస్తికుల పైన మూక దాడులను అరికట్టాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ నాగయ్య కోరారు.సోమవారం మతోన్మాదానికి ఫాసిజానికి వ్యతిరేకంగా మండలపరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్‌లో మానవహారం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్లు హేతువాదుల ప్రజా సంఘాల నాయకులపై మతోన్మాదులు మూక దాడులు చేస్తున్నారని ఆరోపించారు.భావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగం ఇచ్చిన హక్కు ఆ హక్కును కాపాడాల్సిన ప్రభుత్వం మౌనంగా ఉండడం శోచనీ యమన్నారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ కంచర్ల నర్సక్క, టీపీటీఎఫ్ నాయకులు సుభాని, పసునూరి వెంకన్న, శ్రవణ్‌కుమార్, సర్పంచ్ ఎల్లాచారి, కానుగు శ్రీను, నల్లగొండ శ్రీను, విక్రమ్ పాల్గొన్నారు.

## లంపిస్కిన్ సోకకుండా ముందస్తుగా టీకాలు వేయించుకోవాలి

**నవతెలంగాణ-తుంగతుర్తి**

పశువులకు లంపిస్కిన్ వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలు తీసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని వెలుగుపల్లి సంగెం, గ్రామాలలో పశువులకు టీకాలు వేసి మాట్లాడారు.ఈ మేరకు పశువులకు ఈ వైరస్ సోకితే జ్వరం పాటు చర్మంపై గడ్డలు ఏర్పడతాయన్నారు.ఈ సందర్భంగా మొత్తం రెండు గ్రామాలలో కలిపి పశువులకు టీకాలేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ డాక్టర్ రవిప్రసాద్, డాక్టర్ మమత, సర్పంచులు ఏశమల్ల సుశీలసామేల్, మామిడి వెంకన్న, గోపాలమిత్రలు శ్రీనివాస్ రెడ్డి, రవి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తున్న వాసవి వనిత క్లబ్ సభ్యులు

**నవతెలంగాణ-నేరేడుచర్ల**

ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని వాసవి,వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలోని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద శర్మ మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం జరిపించారు. ఇదే సందర్భంగా స్థానిక వృద్ధాశ్రమంలోని ఐదుగురు వృద్ధ మహిళలకు వెయ్యి రూపాయల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణెఅరుణ, వాసవి, వనితా క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొత్తలక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, గజ్జెల కోటేశ్వర్‌రావు, పొలిశెట్టి సంధ్య, కోశాధికారులు యాగా భాగ్యలక్ష్మి, పారేపల్లి అశోక్, సభ్యులు రాచకొండ శ్రీనివాసరావు, పీవీటీ ఊటుకూరు, నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, తడకమళ్ల పరమేశం, గుండా రామ్మూర్తి, కొత్తా పద్మ, ఇందిర, లావణ్య, గెల్లి మహాలక్ష్మి, అరుణ రాజ్యలక్ష్మి స్వాతి, శివాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ రాచకొండ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల ముందస్తు అరెస్టులు

**నవ తెలంగాణ -ఆలేరు టౌన్**

ఉపాధ్యాయుల మీద ఉన్న 317 ఆర్టికల్ ను తెలంగాణ ప్రభుత్వం రద్దు చేయాలని ఉపాధ్యాయులు ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన ఇచ్చిన నేపథ్యంలో బీజేవైఎం రాష్ట్ర కమిటీ ఉపాధ్యాయులకు సంఘీభావం ప్రకటించి నిరసనకు పిలుపునివ్వగా మండల కేంద్రంలో సోమవారం ఎస్సై ఎం డి ఇద్రిస్ అలీ ఆధ్వర్యంలో కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేశారు. రెస్టు అయిన వారిలో పేరపు ఆనంద్ , మిట్టపల్లి సతీష్, అయిలి సందీప్, కటకం వెంకటేష్ ,తునికి అరవింద్, బోగ సాయి తదితరులు ఉన్నారు.

## స్కాలర్షిప్ పెంపునకు నేడు కలెక్టరేట్ ముట్టడి

**నవతెలంగాణ - భువనగిరి**

విద్యార్థుల స్కాలర్షిప్ పెంపుకోసం ఈనెల 24న నిర్వహిస్తున్న కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుపళ్ళ గొర్ల మోడీ రాందేవ్ కోరారు. సోమవారం స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకుండా ఈ ప్రభుత్వం జాప్యం చేస్తుంది విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ ఫీజు రిపేర్మెంట్ బకాయిలు రూ. 5000 కోట్లు లేవని చేతులు దులుపుకుంటున్నదన్నారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ వనగంటి వెంకటేష్ యాదవ్, మేరావత్ దత్తు, రాజేష్ గౌడ్, శివ, సంతోష్, బాలాజీ, రమేష్, మల్లేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని రాస్తారోకో

**నవతెలంగాణ - భువనగిరి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కరెంటు బిల్లులో అదనంగా విదిస్తున్న ఏసీడీ చార్జీలను వెంటనే రద్దు చేయాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కేసీఆర్, మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అతహర్ , జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షకీల్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కరకాల రమేష్, పట్టణ అధ్యక్షులు సాయి నివాస్, మైనారిటీ అధ్యక్షులు వాహేద్, యూత్ అధ్యక్షులు ఆమెర్ పాల్గొన్నారు.



## పండ్లు పంపిణీ

**నవ తెలంగాణ- ఆలేరు టౌన్**

మండల కేంద్రంలో రాఘవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో చైర్మెన్ సుధా గాని హరిశంకర్ రక్తదాతలకు పండ్లు పంపిణీ చేశారు. సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాఘవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పులిపలుపుల మహేష్ గౌడ్ , బందెల సుభాష్ , కళ్లెం రాజు , అయిలి సందీప్ , బీరుకూరి ప్రదీప్ , పాశికంటి సంపత్ , రాజు , సాయిక్రిష్ణ తదితర పాల్గొన్నారు.

భారతరత్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి మండల కేంద్రంలో సోమవారం భారతయ రాష్ట్ర సమితి పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యం లో ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య బీఆర్ఎస్ నాయకులు దయ్యాల సంపత్ పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచ్ దాసి సంతోష్, యాదాద్రి భువనగిరి ఆర్టిఏ జిల్లానెంబర్ పంతం కృష్ణ మూడో వార్డు కౌన్సిలర్ భేతి రాములు, బ కొలుపుల హరినాథ్, పత్తి వెంకటేష్, దాసరి నాగరాజు, ఫయాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుమతులు ప్రదానం

**నవతెలంగాణ- ఆలేరు రూరల్**

ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ముగ్గులు, రన్నింగ్ పోటీలు మండల కార్యదర్శి కాసుల నరేష్ నిర్వహించారు. సోమవారం బహుమతులను ప్రదానం చేశారు. ముగ్గుల పోటీలో మొదటి బహుమతి గెలుపొందిన రచన, రెండవ బహుమతి శ్రీజస్విని, మూడవ బహుమతి కారుణ్య,రన్నింగ్ పోటీలో మొదటి బహుమతి కాముని ప్రణయ్ రెండవ బహుమతి ప్రశాంత్, మూడో బహుమతి కిరణ్ కుమార్ రెడ్డి లకు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ స్వప్న

**నవ తెలంగాణ -భువనగిరి రూరల్**

భువనగిరి మండలంలోని నందనం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని రాష్ట్ర కంటి వెలుగు పరిశీలకురాలు డాక్టర్ స్వప్న తనిఖీ చేశారు. క్యాంపు ఏర్పాట్లు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. క్యాంపు నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్యాంప్ శిబిరంలో వైద్యాధికారి డా .యమిని, డాక్టర్ కాంచన, సూపర్వైజర్లు ప్రఫుల్ల, ఆప్టోమెట్రిస్ట్ సాయి ప్రసన్న, హెల్త్ అసిస్టెంట్ సురేష్, వినోద, సబితా, సునందా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామన్నపేట ప్రయాణ ప్రాంగణం కంపు ..

- బస్టాండులో ఒకవైపు మురికి... మరోవైపు దుమ్ము.
- తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు
- పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం రామన్నపేట బస్టాండ్

**నవతెలంగాణ- రామన్నపేట**

**బస్టాండ్ అంటే బస్సు వచ్చేంతవరకు ప్రశాంతంగా, విశ్రాంతిగా కూర్చునే ప్రాంగణం అంటారు.... బస్సు ప్రయాణం అంటే సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సు మేలని ఆర్టీసీ అధికారులు విస్తృతమైన ప్రచారం.... ఇది నిజమో అబద్ధమో తెలియాలంటే రామన్నపేట పట్టణంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ను ప్రత్యేకంగా దర్శించాల్సిందే...**





ప్రశాంతమేమో గాని భయం కలగక మానదు. విశ్రాంతి ఏమో కానీ దుమ్ముతో సావాసం చేస్తూ దుర్గంధాన్ని ఆస్వాదించక తప్పదని చెప్పొచ్చు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం చుట్టూ ఉన్న హెూటల్స్ వారు మురికి కాల్వలను ప్రాంగణంలోకి పెట్టి మురికి నీరు వదలడం ద్వారా మురికి కుంటలు ఏర్పడి దుర్గంధం వెదజల్లుతున్నాయి. బస్టాండు ఆవరణ చుట్టూ, బస్టాండ్ చుట్టుపక్కల ఉన్న వ్యాపారులు చెత్తాచెదారాన్ని తీసుకువచ్చి బస్టాండ్ లోని ప్రాంగణంలో వేయడం ద్వారా ప్రాంగణం అపరిశుభ్రంగా మారడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో కంపు వెదజల్లుతుంది. బస్టాండ్ ప్రాంగణం కొంతమేర సీసీ తోను, మరికొంత మట్టితో ఉండడం వల్ల బస్సుల రాకపోకల ద్వారా దుమ్ము లేచి బస్టాండ్ మొత్తం దుమ్ముమయంగా మారుతుంది. పాలకుల, అధికారుల నిర్లక్ష్యానికి నిలువు దర్పంగా ఈ బస్టాండు మారిందని విమర్శలు సర్వత్రావ్యక్తమవుతున్నాయి. 1986వ సంవత్సరంలో నాటి రోడ్డు భవనాల శాఖ మంత్రి జానారెడ్డి పట్టణంలో నూతన బస్టాండ్ ను ప్రారంభించారు.



నాడు బస్టాండు ఊరికి చివరగా ఉన్నట్లు అనిపించిన పట్టణం పెరిగిపోవడంతో నేడు బస్టాండు పట్టణానికి మధ్యలోకి వచ్చింది. బస్టాండ్ చుట్టూ ఖాళీ ప్రదేశం ఎక్కువగా ఉండడంతో రామన్నపేట పట్టణానికి చెందిన వివిధ వ్యాపారుల కోరిక మేరకు పలుమార్లు షాపింగ్ కాంప్లెక్స్ కోసం టెండర్ వేయగా 2022 సంవత్సరంలో కాంప్లెక్స్ నిర్మాణానికి టెండర్లు పిలిచి నిర్మాణాలు పూర్తయి షాపులు ప్రారంభమయ్యాయి. సుమారు బస్టాండు ప్రాంగణం లోపట, బయట కలిపి 44 షాప్ లు ఉన్నాయి. వీటి ద్వారా ఆర్టీసీకి అద్దెల రూపంలో నాలుగు లక్షల రూపాయల ఆదాయం వస్తుందని సమాచారం. ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచడానికి, పచ్చదనం పరీక్షించడానికి, పెంచడానికి కలిపి మెయింటెనెన్స్ కింద అధికారులు ఒక్కొక్క షాపు నుండి నెలకు 150 నుండి 250 రూపాయలవరకు వసూలు తెలుస్తుంది. అయినప్పటికీ బస్టాండ్, బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రతను కల్పించడానికి, పారిశుద్ధ్యం మెరుగుదలకు అధికారులు శ్రద్ధ చూపకపోవడం పట్ల పలు విమర్శలకు తావిస్తోంది.

**బస్టాండ్ లో పరిశుభ్రపరచి సౌకర్యాలను మెరుగుపరచాలి**

**కందుల హనుమంతు, సీపీఐ (ఎం) నాయకులు**

రోజు పదుల సంఖ్యలో బస్సులు రాకపోకలు సాగిస్తున్న బస్టాండ్ నుండి వేల సంఖ్యలో ప్రయాణికులు ఈ బస్సుల ద్వారా ప్రయాణం సాగిస్తున్నారు. ఇలాంటి బస్టాండులో దుమ్ము, మురికి ఉండడంతో ప్రాంగణం కంపు కొడుతుండడంతో ప్రయాణికులు తీవ ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రశాంతంగా బస్టాండ్ లో కూర్చులేని పరిస్థితి నెలకొంది. బస్టాండు భవనం సైతం పెచ్చులు ఊడుతుండడంతో ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పరిసరాలను పరిశుభ్రపరచి, మంచినీరు, ఫ్యాన్లు ఇతర మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసి బస్టాండ్ అంటే ప్రశాంత సురక్షిత ప్రాంగణంగా తీర్చిదిద్దాలి.

# మంగ పర్వతాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**నవతెలంగాణ - భువనగిరి**



సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలి కార్మికుడు మంగ పర్వతాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. భువనగిరి మండలం చీమలకొండూరు గ్రామానికి చెందిన మంగ పర్వతాలు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. సోమవారం ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో మంగ పర్వతాలు భౌతికకాయంపై గోద శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ హమాలీ కార్మికులతోలి కలిసి పోస్ట్ మార్టం రూం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పర్వతాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆడుకోవాలని డిమాండ్ చేశారు. మృతునికి సంతాపం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సివిల్ సప్లై కార్పొరేషన్ నుండి రూ. 20 వేలు,గోడౌన్ ఇంచార్జ్ మరియు కాంట్రాక్టర్ నుండి 10 వేలు మొత్తం 30 వేలు వారి కుటుంబానికి అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, స్టేజ్ 2 కాంట్రాక్టర్ ఎండి షరీఫ్, హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పల్లె శ్రీనివాస్, గొరిగే నరసింహ, నాయకులు దాసరి లక్ష్మయ్య, మంగ ప్రవీణ్, ముదిగొండ బసవయ్య, మామిళ్ల సత్యనారాయణ, కొలిపాక మల్లయ్య, వల్దస్ నరసింహ, చొప్పరి సత్తయ్య, శ్రీను పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో రెవెన్యూ శాఖ కీలకం

- కలెక్టర్ పమేలా సత్పతి

**నవతెలంగాణ- భువనగిరి రూరల్**




అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో, ప్రతి పనిలోనూ రెవిన్యూ శాఖ కీలకమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన డై, క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రజల సమస్యలు, ఫిర్యాదులను పరిష్కరించడంలో, భూ సర్వే నిర్వహించడంలో, ప్రభుత్వ భూములను, చెరువు శిఖంలను కాపాడడంలో రెవెన్యూ శాఖ పాత్ర అద్వితీయమని, ధరణి దరఖాస్తులను పరిష్కరించడంలో రెవెన్యూ ఉద్యోగుల కృషి మరువలేనిదన్నారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలలో, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ తదితర కార్యక్రమాలలో భూసేకరణ పనులను విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో విస్తృతమైన సేవలను రెవెన్యూ యంత్రాంగం నిర్వహిస్తున్నదని, అన్ని శాఖల సమన్వయంతో రెవెన్యూ యంత్రాంగం కీలకపాత్ర నిర్వహిస్తున్నద న్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీఓలు ఎంవి భూపాల్ రెడ్డి, కెవి ఉపేందర్ రెడ్డి , జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, ట్రేసా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బాణాల రాంరెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ కొప్పుల వెంకటరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ ఆంజనేయులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరా చారి, జిల్లా నాయకులు సుధాకర్ రావు, వెంకట్ రెడ్డి, మల్లికార్జున రావు, వీరబాయి, జ్యోతి, పద్మ సుందరి, షేక్ అహ్మద్, షేక్ సైదా, హరికిషన్ రావు అందరు తహసీల్దార్లు, రెవిన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈటూరు చెరువు తూముల ద్వారా నీటిని బయటకు విడుదల చేయాలని వినతి

**నవతెలంగాణ-నాగారం**

మండలంలోని ఈటూరు చెరువు తూముల ద్వారా నీటిని బయటకు విడుదల చేయాలని, చెరువు వెంట పట్టాభూములు కలిగిన రైతులు సోమవారం సూర్యాపేటలోని కలెక్టర్ కార్యాలయంలో గ్రీన వేన్స్ డే సందర్భంగా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటల్‌కు , నాగారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈటూరు గ్రామంలోని. చెరువు వెంబడి పట్టా భూములు కలిగి ఉన్న 65 రైతులు సుమారు 200 ఎకరాలు నీటిలో మునిగి నష్టపోతున్నామన్నారు.మూడేండ్లుగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గుండా కాలువ ద్వారా గోదావరి జలాలు రెండు పంటలకు నీరు అందించడంతో చెరువు పూర్తిగా ఉండడంతో చెరువు తూములు (గేట్లు) మీరు బయటికి రాకుండా గ్రామపంచాయతీ వారు పూడ్చి వేశారని వాపోయారు.చెరువు కాలువ ఐదు ఫీట్లు పెంచడంతో తమ పట్టా భూములలో నీరు నిల్వ ఉండడంతో పంటలు సాగు చేయలేకపోతున్నామన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు తీగుళ్ల నర్సయ్య, జోగం వీరస్వామి, తీగుళ్ల రామచంద్రు, కొండ అవిలయ్య, రమేష్, గట్టయ్య, దూది గాని వీరయ్య, వెంకటయ్య, అవిలయ్య, అనిత, రైతులు ఉన్నారు.



## పెద్దగట్టులో పూర్తయిన దిష్టిపూజ

- **అన్నదానాన్ని ప్రారంభించిన చైర్మెన్ కోడి సైదులుయాదవ్**

**నవతెలంగాణ-చివ్వెంల**

తెలంగాణ రాష్ట్రంలో రెండోఅతిపెద్ద జాతరగా పేరుగాంచిన శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర తొలిఘట్టం పూర్తయింది.ఆదివారం రాత్రి సంప్రదాయబద్ధంగా పెద్దగట్టుపై దిష్టిపూజను యాదవసోదరులు ఘనంగా నిర్వహించారు.భక్తులు అధికసంఖ్యలో హాజరై దిష్టిపూజను నిర్వహించారు.ఫిబ్రవరి 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు.



**అన్నదానం ప్రారంభం**

జాతర సందర్భంగా దిష్టి పూజ అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానాన్ని నిర్వహించే కార్యక్రమం ఈసారి కూడా ఘనంగా నిర్వహించారు.పెద్దగట్టు ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో సుమారు 2000 మంది భక్తులకు సోమవారం తెల్లవారుజామున అన్నదానం నిర్వహించారు.పెద్దగట్టు ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ కోడి సైదులుయాదవ్ ఈ అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గం అధికారులు, రాజకీయ ప్రముఖులు, యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని అమలు నెరవేర్చాలి

**నవతెలంగాణ-భువనగిరి**

యాదగిరిగుట్టలో అనాథలకు రెసిడెన్షియల్ నిర్మిస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, బీఎస్పీ సీనియర్ నాయకులు భట్టు రామచంద్రయ్య కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జి నల్ల చంద్ర స్వామి అధ్యక్షతన అనాథపిల్లలను ప్రభుత్వమే ఆదుకుంటుంది అన్న కేసీఆర్ మాటను నిలబెట్టుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమాజంలో అనేక రూపాలలో అనాథలుగా మారుతున్న పిల్లల యొక్క పరిస్థితి దయనీయమైనదన్నారు. చదువుకోవాలన్న భవిష్యత్తులో జీవించాలన్న ఏ దిక్కుమక్కు లేకుండా ఉన్నటువంటి లక్షలాదిమంది అనాథలకు ఆశ్రయం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మంద శంకర్ , పీపుల్స్ మానిటరింగ్ రాష్ట్ర కన్వీనర్ సుర్పంగ శివలింగం,ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోడారి వెంకటేష్ , బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం, సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రయ్య మృతి బాధాకరం

**నవతెలంగాణ-చింతపల్లి**

పాలకూర రామచంద్రయ్య మృతి చాలా బాధాకరమని టీపీసీసీ మెంబర్ కేతావత్ భీల్యా నాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలంలోని గోడకొండ్ల గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికులు పాలకుర్ల రామచంద్రయ్య చనిపోయిన విషయాన్ని ఆయన స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. మృతిని నివాసానికి చెరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సురిగి జంగయ్యగౌడ్, రామిని నాగేష్, రావి, శ్రీను, మొగుతాల మహేష్, జైపాల్ నాయక్, బీల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

**నవతెలంగాణ-గరిడేపల్లి**

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమతుందని ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు.గ్రామాల్లో సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు పోవాలని కోరారు.అంతకుముందు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు.విద్యుత్ సమస్యలు గ్రామాల్లో అలానే ఉంటున్నాయని, కనీసం కరెంట్ అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధుల ఫోన్లు కూడా ఎత్తడం లేదని కోదండరాంపురం, అబ్బిరెడ్డిగూడెం సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.కరెంట్ సమస్యల గురించి ఎన్నిసార్లు నివేదించినా అసలే పట్టించుకోవట్లేదన్నారు.ఉపాధికూలీలు పనికి వెళ్ళినా వాళ్ళకి మస్టర్ పెట్టకుండా వాళ్ళకి కూలీ డబ్బులు ఇవ్వట్లేదని, హరితహారంలో భాగంగా మొక్కలకు నీళ్ళు పోసిన ట్యాంకర్లకు బిల్లు మంజూరు చేయలేదని చినగారకుంట తండా సర్పంచ్ అన్నారు.ఉపాధి హామీ విభాగం గురించి ఎన్ని సార్లు, ఎన్ని మీటింగ్‌లలో చెప్పినా చూస్తాం, చేస్తాం అని మభ్యపెడుతున్నారు తప్ప పనులు మాత్రం చేయడం లేదన్నారు.విద్యార్థుల ట్రావెల్ అలవెన్స్‌ల గురించి ఎంఈఓని రాయినిగూడెం



ఎంపీటీసీ ప్రశ్నించారు.ఈ సందర్భంగా అధికారులు కచ్చితంగా సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలి సూచించారు.మొత్తం 18 శాఖలకు గాను 14 శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో వైస్ఎంపీపీ గుత్తికొండ ప్రమీలవెంకటరమణారెడ్డి, ఎంపీడీఓ వనజ, తహసీల్దార్ కార్తీక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బాల్యవివాహాలను అరికట్టాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**

నేటి ఆధునిక జీవితంలో కూడా బాల్యవివాహాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసీడీఎస్ సీడీపీఓ మమత అన్నారు. సోమవారం మండలంలోని గూడూరు గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండని బాలికలకు వివాహం జరిపించకూడదని, ఆడపిల్లలందరినీ చదివించాలని, ఆడపిల్లలపై వివక్ష చూపరాదని, భ్రూణ హత్యలు, బాలికల అక్రమ రవాణా వంటి వారిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.రాధిక, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు వనజ, పార్వతి, లక్ష్మి, బాబు, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి కిష్టమ్మ, పూలమ్మ, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



## వాటర్‌ట్యాంక్ ప్రారంభించిన జెడ్పీచైర్మెన్

**నవతెలంగాణ-బొమ్మలరామారం**

మండలంలోని ప్యారవరం గ్రామ జిల్లా పరిషత్ నిధులు రూ.13 లక్షల తో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను సోమవారం జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నీళ్లు అందించిన ఘనత ఒక కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, ఎంపీడీవో సరిత, ఎంపిఓ మాలిని, సర్పంచ్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మెన్ బాల్ నరసింహ్మా, ఉపసర్పంచ్ నవనీత శ్రీధర్ గౌడ్, సర్పంచులు నవీన్ గౌడ్ , బీరప్ప , మండల నాయకులు బోనంకూర మల్లేశం, ఉప సర్పంచ్ భరత్ , తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ జయంతి వేడుకలు

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

చిట్యాల మున్సిపాలిటీ 5వ వార్డులో సోమవారం నేతాజీ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు గుండెబోయిన సైదులు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘము బాధ్యులు అధ్యక్షుడు కడారి సత్యనారాయణ, కొత్తపల్లి శ్రీను, గుండెబోయిన శ్రీను, నామని శ్రీను,కొల్లోజు శ్రీకాంత్, కొత్తూరు రాము, సాగర్ల మహేష్, రాధారపు గిరి, కొత్తపల్లి యాదయ్య, నామని వెంకన్న, , ఎడ్ల మురళి, శ్రీశైలం, వెంకన్న, కుమార్, మణి, రాజు, మల్లేష్, సత్యం, ప్రవీణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల హైస్కూల్‌లో...**

చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి ఆధ్వర్యంలో సోమవారం సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఆక్స్‌ఫార్డ్ స్కూల్‌లో...**

చిట్యాల మున్సిపాలిటీలో గల ఆక్స్‌ఫార్డ్ స్కూల్లో సోమవారం స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెద్ది నరేందర్ నేతాజీ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్, ఉపాధ్యాయులు పెద్ది పద్మ, నమ్ముల ఆనంద్‌కుమార్, షమీమ్, యాకారి యాదయ్య, గణేష్, ఎస్.జ్యోతి, జుబేదా, స్వాతి, సుధారాణి, రమాదేవి, మౌనిక, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ** :ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సమీఖాద్రీ, పరంగి రాము మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నబోయిన నర్సమ్మ, పరంగి శాంతి కుమారి, కార్మిక విభాగం జిల్లా కన్వీనర్. జలీల్ బాబా, మాతంగి బాలు, యండి.నజీర్, సంతోష్, ఎద్దు ప్రవీణ్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ** :నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలు సోమవారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్వీటి, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, భాస్కర్‌రెడ్డి, సురేషు, వంగూరు వెంకటేశ్వర్లు, సలీం, వెంకన్న, శేఖర్, రమేష్ ,రత్నాకర్, విజయ్, జగన్ ,గిరి ,ధరమ్ సింగ్, రాజు, శ్రీను, క్రీడాకారులు, కళాకారులు, కళాశాల ప్రిన్సిపాల్ జీ.మల్లయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు వాల్ దాస్ రవి గౌడ్, ఎస్. శ్రీను, బత్తుల సాయిలు, జయప్రకాశ్, అమీనా పర్వీన్, శ్రీదేవి, పద్మ, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం)

**నవతెలంగాణ-వలిగొండ**

పీఎం అజయ్ ప్రోగ్రాం కింద మండలానికి మంజూరైన బోరు మోటర్ , టైలరింగ్ యూనిట్ల లబ్దిదారులకు సరైన సమాచారం ఇవ్వకుండా కేవలం కొద్ది మంది లబ్దిదారులకు సమాచారం అందించి వారి చేత ఇంటర్వ్యూలు నిర్వహించిన మండల పరిషత్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారులు చాటుమాటు వ్యవహారం చేయాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కేవలం కొద్ది మందికి మాత్రమే లబ్ది చేకూరడం ఏమిటని దీనిపై పూర్తిస్థాయిలో సమాధానం చెప్పాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

## హద్దులు ఏర్పాటు చేయాలని వినతి

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని సర్వే నెంబర్ 41 ని సర్వే చేసి ఆరూరు, వెంకటాపురం, గంగాపురం, లింగరాజుపల్లి గ్రామాల హద్దులు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం సోమవారం కలెక్టర్ పమేలసత్పతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు గ్రామాల హద్దులు తెలియక తరచు ఆయా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని డివిజన్ సర్వే చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట యాదయ్య, మల్లేశం, సత్తయ్య, కృష్ణ, యాదయ్య ఉన్నారు.

నవతెలంగాణ



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామంలో తోట పుష్పవతికి 50 వేలు ,కొంతం బాల నరసింహ రూ.35000 చెక్కులను సర్పంచ్ కోటగిరి జయమ్మ, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ కొరుకొప్పుల కిష్టయ్య, మండల యూత్ అధ్యక్షుడు ఐలి కృష్ణ, ఉపాధ్యక్షుడు గాజుల చంద్రయ్య, యూత్ అధ్యక్షుడు గాజుల పరమేష్ ,మధు, పాల సెంటర్ డైరెక్టర్ దార సురేష్ ,నాయకులు గోపి, సందీప్, సత్తయ్య ,రాజు పాల్గొన్నారు.

## బస్వాపురం మత్స్య కార్మిక సొసైటీ ఎన్నిక

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో మత్స్య కార్మిక సొసైటీ ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మత్స్యశాఖ అధ్యక్షులు ఉడుత శ్రీశైలం ముదిరాజు, ఉపాధ్యక్షులుగా గౌటి సతీష్, ప్రధాన కార్యదర్శులుగా వెంకటేష్ , కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, సర్పంచ్ కస్తూరి మంజుల శ్రీశైలం, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, బీఆర్ఎస్ మండల నాయకులు ర్యాకల శ్రీనివాస్, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, ఎనబోయిన సత్యనారాయణ, ఉడుత రామచంద్రయ్య, ఎనబోయిన విజయ్ కుమార్, ఉడుత జాంగీర్, ఉడుత నరసింహ, మచ్చ సొసైటీ నాయకులు పాల్గొన్నారు .

## ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం రాఘవపురం గ్రామానికి చెందిన సాయబోయిన వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పరామర్శించి రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్,, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, బీర్ల ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హరిహర పుత్ర అయ్యప్ప నూతన కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

మండల కేంద్రంలో సోమవారం హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, సరాబు లక్ష్మణ్, గౌరవ సలహాదారులుగా ఎలుగల చంద్రమౌళి,దూడల యాదగిరి, భీమాని కిషన్, అధ్యక్షులుగా మొరిగాడి వెంకటేష్ ఉపాధ్యక్షులుగా మంగళపల్లి నాగభూషణం , యాట శివ,ఉడుగుల రవి,ప్రధాన కార్యదర్శిగా పాసికంటి శ్రీనివాస్,సహాయ కార్యదర్శిగా బోడపాట్ల సిద్దులు, సహాయ కార్యదర్శిగా బండ శ్రీనివాస్, కోశాధికారిగా అంబాల హరీష్, ప్రచార కార్యదర్శిగా బోడపాట్ల రాజశేఖర్, నార. నవీన్, ఆర్గనైజర్ సీస ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా పాషకంటి ధనుంజయ,కోత్వాల లక్ష్మణ్ ,గుడారపు శ్రీను,బండెల విష్ణుమూర్తి, కొంగారుల కుమారస్వామి, జంగా సుకృత్, కొండ వెంకటేష్,మల్లెల శ్రీకాంత్ ,పర్వ నాగరాజులను ఎన్నుకున్నారు.

## అనాథల పిల్లల కోసం ప్రత్యేక చట్టాన్ని రుపొందించాలి

నవతెలంగాణ-నల్లగొండ

అనాథ పిల్లల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణాత్మకమైన ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకు రావాల్సిన అవసరం ఉందని అఖిలపక్షం నాయకులు పేర్కొన్నారు. అనాథ పిల్లల హక్కుల సాధనకై సోమవారం నల్లగొండ పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఎమ్మెస్పీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బకరం శ్రీనివాస్ మాదిగ సమన్వయం చేయగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి దుబ్బాక నరసింహారెడ్డి, జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్‌రెడ్డి, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి అడేపు నాగార్జున, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు మాట్లాడారు. ఈ దేశంలో నాలుగు కోట్ల మంది అనాథ పిల్లలు ఉన్నారని వారి హక్కులను కాపాడవలసిన బాధ్యత, వారిని సంరక్షించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. 2016 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అనాథ పిల్లల సామాజిక భద్రతా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఐతగోని జనార్దన్‌గౌడ్, ఎమ్మెస్పీ ఇన్చార్జులు మేడి శంకర్, మచ్చ ఏడుకొండలు, మడుపు శ్రీను, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మొగుళ్ల వినోద్ కుమార్, మాలమహానాడు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేకల సైదులు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహ్మ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ, జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్, బొజ్జ చిన్న, ఎర్రసాని గోపాల్, మాసారం వెంకన్న, బొర్రా మోష, తెలంగాణ సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు నజీర్, కాంగ్రెస్ నాయకురాలు సూరెడ్డి సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# చెరువును మింగేస్తున్న రియల్టర్లు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

చెరువుకుంట భూమిని కబ్జా చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.మండలంలోని రాచకొండ గుట్టల్లో పులిచెరుకుంట చెరువును కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు గ్రామ పంచాయితీ పాలకవర్గంతో కొమ్మక్కై పూర్చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టించుకోవాల్సిన సంబంధిత శాఖ అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు.రాచకొండ గుట్టలోని 84 సర్వే నెంబర్ తో పాటు అనేక సర్వే నెంబర్లలో వేలాది ఎకరాలల్లో ఓసియన్ ప్రెస్టేజ్ నిర్వాహకులు లేఅవుట్ చేశారన్నారు.లేఔట్ చేస్తున్న సందర్భంలో గ్రామ పంచాయితీకి ఇవ్వాల్సిన 10శాతం భూమిని లేఔట్ లో చూపించినప్పటికీ గ్రామపంచాయతీ పాలకవర్గం స్వాధీనం చేసుకోకపోవడంతో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు గ్రామపంచాయతీ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ పద్ధతుల ద్వారా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు గిరిజనుల ఆరోపిస్తున్నారు. పట్టి స్థలములో నాటిన బోర్డులను తొలగించి గ్రామపంచాయతీకి ఉండాల్సిన స్థలాన్ని ఆక్రమించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇదే గ్రామపంచాయతీ స్థలం అంటూ బోర్డులు నాటి సీలింగ్ చట్టం కింద తీసిన భూమి తో పాటు చెరువుకుంట భూమిని కబ్జా చేస్తున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే రాచకొండ లేఔట్ లో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు దళారులు కలిసి అనేక చెరువుకుంటలను ధ్వంసం చేసినట్లు గిరిజనుల ఆరోపిస్తున్నారు.అందులో భాగంగానే పులిచెరుకుంట చెరువును రియల్ ఎస్టేట్ వ్యాపారులు పూర్చేస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నిస్తున్నారు.ఈ విషయంపై గతంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా స్థానిక ఆర్డీవో, తహసిల్దార్ పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని గ్రామపంచాయతీకి కేటాయించిన స్థలాన్ని గ్రామపంచాయతీకే వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని పూడ్చిన చెరువు కుంటను పరిరక్షించాలని కోరారు.



# జీవో 17ను రద్దు చేయాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్




నవతెలంగాణ - భువనగిరి

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా పింఛన్లకు ఆదాయ పరిమితి విధించే జీవో 17ను వెంటనే రద్దు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న వారికి పరికరాలు, రుణాలు, పెండింగ్‌లో ఉన్న వివాహ ప్రోత్సాహక వెంటనే విడుదల చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ సమావేశం సోమవారం జిల్లా కార్యాలయంలో సురుపంగా ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించామన్నారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల్లో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జనవరి 30న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగు నరసింహ, జిల్లా మహిళా జిల్లా కన్వీనర్ కొత్త లలిత, జిల్లా జిల్లా కమిటీ సభ్యులు కె మురళి నాయక్, నాయకులు సంజీవ శంకర్, జిల్లా కమిటీ సభ్యులు కటకమోదు అంజన్ శ్రీ, కరంగొని బాలరాజు, వెంకటేష్ లింగం పాల్గొన్నారు

## కాంగ్రెస్ పోరాట ఫలితమే సీసీ రోడ్ల నిర్మాణ పనులు

నవతెలంగాణ -రామన్నపేట

పట్టణ కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితంగానే నేడు మండల కేంద్రంలో పలు వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు, అధికారులు పూనుకున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల మల్లేష్ అన్నారు. సోమ మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల పట్టణంలోని పలు వీధులు గుంతల మయంగా మారి మనుషులు నడవలేని పరిస్థితి నెలకొన్నాయని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన అన్నారు. పోరాటాల ద్వారానే సమస్యలను పరిష్కరించవచ్చని గతంలో ఎన్నో మార్లు నిరూపితమైన ప్రస్తుతం దానిని స్పష్టంగా చూస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజా పోరాటాలను, ఉద్యమాలను పాలక ప్రభుత్వాలు అడ్డుకుంటాయని అయినప్పటికీ కూడా ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని తద్వారానే విజయాలను సాధిస్తామని ఆయన అన్నారు. భవిష్యత్తు లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్య ల పై నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.

## బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరు రూరల్

ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన పారుపల్లి పాండు అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సోమవారం పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మహేష్,బీర్ల ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ సూచించారు. సోమవారం పట్టణంలోని రెండో వార్డులో కంటి వెలుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని పరీక్షలు చేయించుకున్న వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ రహత్ అలీ, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, వార్డు కౌన్సిలర్ పాలెపు మల్లేశ్వరి అశోక్, డాక్టర్ విజయ, మెడికల్ సిబ్బంది సఫియా, నరహరి, లింగయ్య మెప్మా టీఎంసీ జగమంతు, మున్సిపల్ సిబ్బంది రవికుమార్, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన అక్కంపల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు

నవ తెలంగాణ -పలిగొండ రూరల్

మండలంలోని అక్కంపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా అరుణాచలేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# కంటి వెలుగును పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా పారామెడికల్ ఆప్తొమెట్రిస్ట్ మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-మోత్కూర్

కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి జిల్లా పారామెడికల్ ఆప్తొమెట్రిస్ట్ (పీఎంవోవో) ఎన్. మధుసూదన్ రెడ్డి అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలోని కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. సిబ్బంది కంటి పరీక్షలు ఏ విధంగా చేస్తున్నారని కంటి పరీక్షల కోసం వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి అద్దాలు ఇవ్వాలని కంటి వెలుగు కార్యక్రమం చేపట్టిందని, ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట మోత్కూర్ పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్ తదితరులు ఉన్నారు.



## దశదిన కర్మకు హాజరైన ఎంపీ బడుగు లింగయ్యయాదవ్

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పెద్దవూర మండలం నాయిన వానికుంట గ్రామానికి చెందిన యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నడ్డి బాలరాజుయాదవ్ అమ్మమ్మ బొల్లిగొర్ల మల్లమ్మ ఇటీవల మరణించారు. సోమవారం రాజ్యసభ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్ దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై మల్లమ్మ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలి

**నవతెలంగాణ-వేములపల్లి**

మండలంలోని మొలకపట్టణం గ్రామంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న సర్పంచ్, సెక్రటరీపై చర్య తీసుకోవాలని వార్డ్ మెంబర్లు సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఫిర్యాదు చేశారు. గ్రామానికి సంబంధించిన సమావేశాలకు సభ్యులను పిలవకుండా సంతకాలను ఫోర్జరీ చేసి నిధులు కాజేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు విచారణ చేపట్టి చర్య తీసుకోవాలని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ఉపసర్పంచ్ రెమిడాల కరుణాకర్, వార్డ్ మెంబర్లు రాచూరి వెంకన్న, కొమ్మనబోయిన మంగమ్మ, మోసాల శశికళ, జేరిపోతుల ఎల్లమ్మ, పేరెల్లి నగేష్ తదితరులు ఉన్నారు.

## వంద పడకల ఆస్పత్రిగా కొనసాగించాలి

**నవతెలంగాణ-దేవరకొండ**

దేవరకొండ ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆస్పత్రిగా కొనసాగించాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పళ్ళ పరువత్ రెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరిగినప్పటికీ 70 పడకల ఆసుపత్రిగా అనుమతులు రావడం దురదృష్టకరమన్నారు. రోజుకు 800 నుంచి 900 వరకు పేషెంట్లు వచ్చిపోతుంటారని, జిల్లా ఆసుపత్రికి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలు నిత్యం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వస్తూ ఉంటారని తెలిపారు.ఆస్పత్రిలో డాక్టర్లు రోజు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు .ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, రైతు సంఘం జిల్లా నాయకులు దీప సుదర్శన్‌రెడ్డి ,నవీను, ప్రజానాట్యం మండల జిల్లా అధ్యక్షులు చలం పాండురంగారావు, జూలూరు వెంకట్రాములు, పాండురంగారెడ్డి ,మల్లయ్య, ఎండీ.వహాబ్, తదితరులు పాల్గొన్నారు.

## శిలామూర్తుల ప్రతిష్టాపన ప్రారంభోత్సవాలు

**నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి**

మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్ వద్ద గల అక్కంపల్లి గ్రామ పునరావాస కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో శ్రీ అన్నపూర్ణాంబిక పరమేశ్వరీ సహిత కాశీ విశ్వేశ్వర స్వామి శిలామూర్తుల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోశ్చరణల నడుమ సోమవారం సాయంత్రం విఘ్నేశ్వరపూజతో కార్యక్రమాలు మొదలయ్యాయి. ఈ కార్యక్రమాలు గురువారం విగ్రహాల ప్రతిష్టాపనతో ముగుస్తాయని, నేటి నుంచి ముగింపు వరకు ప్రతి రోజు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని, మండలంలోని పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దైవ దర్శనం చేసుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని దేవాలయ కమిటీ సభ్యులు, అక్కంపల్లి గ్రామ సర్పంచ్ కల్లూరి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## 'ప్రతి ఒక్కరూ సరస్వతి మాత అనుగ్రహం పొందాలి'

**నవతెలంగాణ-చింతపల్లి**



చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులు ప్రతి ఒక్క విద్యార్థి పొందాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం చింతపల్లి మండలంలోని కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నంది వనపర్తి జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ సహకారంతో సరస్వతి మాత విగ్రహాన్ని కుర్మేడు పి.ఏ.సి.యస్ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, కుర్మేడు మాజీ సర్పంచ్ నాదిరి రమేష్ స్వంత ఖర్చులతో నిర్మించిన సరస్వతి మాత మందిర నిర్మాణాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. జ్ఞాన సరస్వతి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం హెూమం, పురోహితుల వేదమంత్రాలతో చేసుకోవడం గొప్ప విషయమన్నారు. అనంతరం విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి సహకరించిన నంది వనపర్తి జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ బేతనబాట్ల తనూజ చంద్రశేఖర్ శర్మ, సింగిల్ విండో డైరెక్టర్ అండేకార్ అశోక్, నాదిరి రమేష్ లను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,యం.పి.టి.సి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల బి.సి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ సర్పంచ్ నాదిరి రమేష్, గౌని జంగయ్య, మాజీ ఎంపీటీసీలు ఉప్పు శ్రీశైలం,పొగాకు సోమప్ప,ఉప సర్పంచ్ పెంటమళ్ల జంగయ్య, కుంభం శ్రీశైలం గౌడ్,ముద్దం కృష్ణయ్య, ఈరటి మల్లేష్, నక్కనమోని పరమేష్, సిమర్ల శ్రీనుయాదవ్, కానగుల ఆనంద్, కుర్మేటి వెంకటేష్, కుర్మేడు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన డివిజన్ ఏడిఏ

**నవతెలంగాణ-మర్రిగూడ**



మర్రిగూడ మండలం పరిధిలోని సరంపేట, లెంకలపల్లి గ్రామాలలో సోమవారం డివిజన్ ఏ డీఏ ఎల్లయ్య పంటపొలాలను పరిశీలించారు. సంబంధిత మండల వ్యవసాయ అధికారి, ఏఈఓల ఆధ్వర్యంలో భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఏ సీజన్లో, ఏ పంటలు వేస్తున్నారో ఏ ఈ ఓల దగ్గర సంబంధిత వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత వరి పంటలలో వచ్చే ఆకుముడత పురుగును గమనించి దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఆయన వెంట మండల వ్యవసాయధికారి స్పందన, ఏఈఓలు రాధిక, సుజాతలు పాల్గొన్నారు.

# దేశభక్తి ఒకరు చెప్తే వచ్చేది కాదు

- త్యాగాల ఫలితంగా స్వాతంత్రం
- సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ

**నవతెలంగాణ-నల్లగొండ**


నల్లగొండ

దేశభక్తి అంటే ఒకరు చెపితే వచ్చేది కాదని యువత చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. నల్లగొండలో జనగణమన ఉత్సవసమితి ఆధ్వర్యంలో ప్రతినిత్యం జరుగుతున్న నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమ ద్వితీయ వార్షికోత్సవం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జనగణమణ ఉత్సవసమితి అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ జెండా ఎగురవేశారు. అనంతరం జాతీయ సమైక్యత మీద జరిగిన పోటీలలో ఎంపికైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ లక్షలాదిమంది త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, అలాంటి మహనీయుల చరిత్ర తెలుసుకుని వారిని అనుసరించడమే మనం వారికి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఘన్ శ్యామ్, ఆరెస్సెస్ విభాగ కార్యవాహ గార్లపాటి వెంకటయ్య, ఉత్సవ సమితి ప్రధాకార్యదర్శి కొలనుపాక రవికుమార్, సహాయ అధ్యక్షులు దోసపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చందా శ్రీనివాస్, డాక్టర్ ఇటిక్యాల సింధూర, గుంటి రామకృష్ణ, కోశాధికారి పోలోజు నాగేందర్ , సభ్యులు పొల జనార్దన్, శ్యాంసుందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ**

కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్-ఎస్ యూనిట్ వన్, టూ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపాల్ టీ. వెంకటరమణ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించి


మిర్యాలగూడ

మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ భిక్షమయ్యగౌడ్, కో ఆర్డినేటర్ ఈ.రామ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పుట్టనిద్దాం -ఎదగనిద్దాం- చదవనిద్దాం

**నవతెలంగాణ-చిట్యాల**


చిట్యాల

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఆడ పిల్లలని పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం అనే అంశంపై అవగాహన కల్పించారు. లింగ నిర్ధారణ, బాల్య వివాహలు జరగకుండ ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బాల కార్మికులను పనిలో చేర్చుకోకుండా బడికి వెళ్లేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మహిళా హెల్ప్ లైన్ 181ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

**వెలిమినేడు గ్రామంలో...**

బేటి బచావో- భేటీ పడావో కార్యక్రమంలో బాగంగ ఆడ పిల్లలని పుట్టనిద్దాం, ఎదగనిదాం, చదవనిద్దాం అనే అంశం పై వెలిమినేడు గ్రామంలో ఐ సి డి ఎస్ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగా నిర్ధారణ , బాల్య వివాహలు జరగకుండ ప్రతి ఒక్కరు. కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యా యులు నరసింహారెడ్డి రెడ్డి, మహిళా ఉపాధ్యాయురాలు అరుణ. ఇందిగా సుభాషిణి నిర్మల,
అంగన్ వాడీ టీచర్స్ అండాలు, పద్మ సునీత, ధనలక్ష్మి
తదితరులు పాల్గొన్నారు.

**పిట్టంపల్లి గ్రామంలో**

పిట్టంపల్లి గ్రామ పాఠశాల ఆవరణలో బేటీ బచావో- బేటీ పడావో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ కె. పరమేశ్వరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంతంగి కరుణాకర్, జయంతి మాల, సంపూర్ణ, లావణ్య తదితరులుపాల్గొన్నారు.

**దేవరకొండ :** బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. స్థానిక మోడల్ స్కూల్‌లో సోమవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఏసీడీపీఓ టీ.భాగ్యమ్మ బహుమతులను అందజేశారు. పిల్లలకు గుట్ట బ్యాటర్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎన్ .లాలూనాయక్, అంగన్వాడి సూపర్వైజర్లు ఎన్.రాధా, విజయలక్ష్మి, చిట్టెమ్మ, బ్లాకు కోఆర్డినేటర్ అంతయ్య, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట దళిత సంఘాల ధర్నా

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**




చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన కంటి వెలుగు కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ జడల ఆది మల్లయ్య దళిత జిల్లా నాయకుడు పోకల దేవదాసును అవమానించాడని దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం నుండి పోలీస్‌స్టేషన్ వరకు ప్రదర్శనగా వెళ్లి ఎస్సీ ,ఎస్టీ చట్టం ప్రకారం ఆది మల్లయ్యపై చర్యలు తీసుకోవాలని ఎస్సై ఎన్. ధర్మాకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా నాగేష్, బీజేపీ జిల్లా నాయకుడు చేపూరి రవీందర్, ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి మెడిశంకర్, వైఎస్సార్టిపి ఇన్చార్జి పోకల అశోక్, టీడీపీ రాష్ట్ర నాయకులు చేపూరి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



## యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**నవతెలంగాణ-నల్లగొండ**

యాదవుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని మర్రిగూడ బైపాస్ వద్ద యాదవుల ఆరాధ్య దైవం లింగమతుల స్వామి దిష్టిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యాదవుల కోసం రెండు విడతల గొర్రెల పంపిణీ పథకంతో గౌరవించుకున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. లింగమంతుల స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. రాబోయే కాలంలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉట్కూరి వెంకట్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గున్‌రెడ్డి రాధిక యుగెంధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కడారి యాదయ్య, మర్రి సత్తయ్య, సుంకరబోయిన రవి, దొండ ముత్తేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి నిర్మూలన అంతరి బాధ్యత

**టూ టౌన్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి**

**నవతెలంగాణ-నల్లగొండ**

గంజాయి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని, గంజాయి మత్తులో జీవితాలను ఆగం చేసుకోవద్దనీ టూ టౌన్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన గంజాయి నిర్మూలన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల తప్పక నిఘా ఉంచి వాళ్ళ కదలికల పట్ల జాగ్రత్త పడాలన్నారు. తల్లి తండ్రులు కాని, కాలనీ వాసులు కాని ఏమాత్రం అనుమానం వచ్చినా పోలీసులకు సమాచారం అందించి ప్రారంభ దశలోనే తుంచివేయాలని కోరారు. కాలనీలో గంజాయి సేవించడం కానీ, ఇతరులకు అమ్మడంగాని చేసినట్లయితే వారి పట్ల నిఘా ఉంచి కఠినంగా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల అనేక నేరాలు నియంత్రించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సైదులు, జయరాజు శంషు, సిబ్బంది, రబ్బాని, వెంకటయ్య, కాలనీ కౌన్సిలర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గురుకుల మైనారిటీస్ పాఠశాలలను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ -చింతపల్లి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గురుకుల



పాఠశాలను సద్వినియోగం చేసుకొనుటకు మైనార్టీస్ విద్యార్థినిలు వినియోగించుకోవాలని మైనార్టీస్ డోర్ టు డోర్ సర్వేలో మైనార్టీ పాఠశాల ప్రిన్సిపల్ వజ్రమ్మ ,అరుణ అన్నారు. గతవారం నుండి చింతపల్లి మండలంలోని మాల్ , గొడుకొండ్ల, కురుమేడు తదితర గ్రామాలలో పర్యటించి మైనార్టీ ఇండ్లకు వెళ్లి మైనార్టీ గురుకుల పాఠశాల గురించి వివరించారు. దేశంలోని కని విని ఎరిగినటువంటి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు తెలంగాణ రాష్ట్రం మొత్తం 34 జిల్లాలలో 31 జిల్లాల్లో మైనార్టీలకు గురుకుల పాఠశాల ఏర్పాటు చేసినప్పటికీ నామమాత్రంగా విద్యార్థులు చదువుతున్నారని తప్పనిసరిగా మైనార్టీ విద్యార్థులు తప్పనిసరిగా యొక్క సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ యొక్క విద్యా సంవత్సరానికి గాను డైరెక్ట్ గా మైనార్టీ గురుకుల పాఠశాలలో 5, 6, 7 ,8 తరగతులలో అడ్మిషన్స్ పొందవచ్చునని యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్క మైనార్టీ విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. విద్యార్థినిలకు ఇంజనీరింగ్ పోలీసు ఉన్నతాధికారి కలెక్టర్ డాక్టర్ కోర్సులకు ఉచితంగా శిక్షణ ఇస్తామని వారు తెలిపారు. మైనార్టీ పాఠశాలల యొక్క ఉపయోగాల గురించి కరపత్రాలు పంచారు .ఈ కార్యక్రమంలో మైనార్టీస్ ఉపాధ్యాయులు ఇస్మాయిల్, రామేశ్వరి ,సరిత ,వీరలక్ష్మి.. తదితరులున్నారు

## స్నేహితుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్
తమ తోటి కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు అనారోగ్యం పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడని ఈ విషయాన్ని తెలుసుకున్న అతనితోటి కలిసి చదువుకున్న స్నేహితులు ఆర్థిక చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. చిట్యాల జడ్పీహెచ్ఎస్‌లో 1995-96 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన గుంటోజు యాదగిరి అనారోగ్యం పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఏ పని కూడా చేయలేని స్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న యాదగిరితో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం అతనికి రూ.10వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మూడ వెంకటాద్రి, అమరోజు దయానంద్, గుంటోజు శ్రీనివాసచారి, జీ. వెంకన్న, జే. జ్యోతి, ధనలక్ష్మి, ఉమా, మాధవి, జ్యోతి, ప్రభ, పద్మ జులేఖ బేగం పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తా చాటిన కార్తీక్ నాయక్

### -జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక

### -గోల్డ్ మెడల్ అందుకున్న కార్తీక్

నవతెలంగాణ-పెద్దవూర
నల్లగొండ జిల్లా సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం కోమటి కుంట పంచాయతీ బసోనిబావి తండాకుచెందిన రమావత్ కార్తీక్ నాయక్ పేద గిరిజన విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో తమ సత్తా చాటుతున్నారు. సరైన శిక్షణ ప్రోత్సాహం లేకపోయినప్పటికీ క్రీడల పట్ల ఉన్న మక్కువతో తమ ప్రతిభను చాటుతూ శభాష్ అనిపించుకుంటున్నారు.బసోని బావితండ గ్రామానికి చెందిన రమావత్.రవి నాయక్-సరోజ ల ద్వితీయ కుమారుడు రమావత్ కార్తీక్ నాయక్ మండల స్థాయి,జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల గిరిజన విద్యార్థిసంఘాలు అభినందిస్తున్నాయి. కార్తీక్ హైదరాబాదులోని ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు. చదువుతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. విద్యతో పాటు కబడ్డీ పోటీల్లో మండల స్థాయి,జిల్లా స్థాయిలో ఆడుతూ తమ ప్రతిభ కనబరుస్తున్నారు. క్రీడల్లో విద్యార్థి కార్తీక్ నాయక్ పలు షీల్డులు, పతకాలు, ప్రశంశా పత్రాలను సైతం అందుకున్నారు. 2023లో మెదక్ జిల్లాలో జరిగిన జిల్లా శ్రీ సరస్వతి విద్యాపీఠం, గోల్డెన్ బుల్ సెలబ్రేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేల్ కుద్ కబడ్డీ క్రీడల్లో తన అరుదైన ప్రతిభను కనబరిచారు. దీనికిగాను దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా గోల్డెన్ మెడల్ అందుకొని అందరి ప్రశంసలు పొందారు.

## కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల నిరసన

నవ తెలంగాణ -చండూర్
చండూర్ మున్సిపల్ కార్మికుల పెండింగ్ లో ఉన్న రెండు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు ,చెత్త డాక్టర్ డ్రైవర్లు ఆటో డ్రైవర్, బిల్ కలెక్టర్లు బైఠాయించి సిఐటియు ఆధ్వర్యంలో మూడవరోజు నిరసన చేశారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం పాల్గొని మాట్లాడారు ప్రతినెల సక్రమంగా జీతాలు అందడం లేదని, సంక్రాంతి పండుగ ఎలా జరుపుకోవాలో కార్మికులు ఇబ్బందులు పడ్డారన్నారు. మున్సిపల్ కార్మికుల బాధలు మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, మున్సిపల్ కార్మికులు వెంకటమ్మ నాగరాజు, సైదులు, రామచంద్రం, లింగస్వామి, బోడ రాము, ఎల్లమ్మ, కృష్ణయ్య, పెద్ద వెంకన్న, దానయ్య, చంద్రమ్మ ఎల్లమ్మ, ముత్తయ్య అలివేలు, రవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వం లక్ష్యం

● ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-డిండి
సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వం లక్ష్యమని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం డిండి మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పాల్గొని మాట్లాడారు. భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు. మానవ శరీరంలో అన్నిటి కంటే ప్రధానమని తెలిసి కూడా కంటి చూపు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వతంగా చూపు కోల్పోతున్న లక్షలాది మందిని చైతన్య పరిచి చేపట్టిన కార్యక్రమం కంటి వెలుగు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్లు తుం నాగార్జున్‌రెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పేర్వాల జంగారెడ్డి, స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**

గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు



కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం డిండి మండలం చెరుకుపల్లి గ్రామంలో రూ.10లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు, ట్రాన్స్ ఫార్మర్‌ను పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాలిత రాష్ట్రాల్లోలేని సంక్షేమ పథకాలు అభివృద్ధి కేవలం మన తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయని, అది జీర్ణించుకోలేకే బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్లు తుం నాగార్జున్‌రెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, వైస్ ఎంపీపీ గోరేటి పుల్లమ్మ, చెర్కుపల్లి సర్పంచ్ ఏమిరెడ్డి సుధామణి వెంకట్ రెడ్డి, వేమిరెడ్డి వెంకట్ రెడ్డి, మాల్ రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, బత్తిని వెంకట్ రెడ్డి, తూం విష్ణువర్ధన్ రెడ్డి, తూం వెంకట్ నారాయణరెడ్డి, కొర్ర పాండు, పురుషోత్తంరావు తదితరులు పాల్గొన్నారు.

**ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తా**

డిండి మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం డిండి మండలం సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భగీరథ ద్వారా గ్రామాల్లో సురక్షిత త్రాగునీటి అందించడం జరుగుతుంది అని ఆయన గుర్తు చేశారు. ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని కోరారు. మన ఊరు – మన బడి,మన బస్తీ –మన బడి తో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం,మౌలిక వసతుల కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుంది అని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో డిండి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, చైర్మన్లు తుం నాగార్జున్ రెడ్డి, మాధవరం, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు ఫీజుల భారాన్ని తగ్గించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్
మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలల విద్యార్థులపై అదనపు ఫీజుల భారాన్ని తగ్గించాలని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్ చేశారు. ఫీజుల్లో భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీలో అర్ట్స్ బ్లాక్ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం రిజిస్టర్ కృష్ణారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలల విద్యార్థులపై యూనివర్సిటీ అధికారులు రకరకాల ఫీజుల పేరుతో పేద, మధ్య తరగతి విద్యార్థులపై అదనపు ఫీజుల భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు. దీంతో పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కరోన తరువాత ఇప్పుడు ఇప్పుడే కోలుకుంటున్న పేద, మధ్య తరగతి కుటుంబాల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా డిగ్రీ విద్యార్థులకు పరీక్ష ఫీజు గడువును పొడగించాలని కోరారు. పీజీ విద్యార్థులకు మూడోవ సెమిస్టర్ పరీక్షలకు రికగ్నిషన్




ఫీజు పేరుతో దోపిడీ చేస్తూ ఉంటే యూనివర్సిటీ అధికారులు పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. అదనపు ఫీజుల పెంచే ఆలోచనను ప్రభుత్వం, యూనివర్సిటీ అధికారులు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర అనిల్, వనం రాజు, నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి కొర్ర సైదా, కొరె రమేష్, రేణుక, బుడిగ వెంకటేష్, యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ నాయకులు యువరాజు, మల్లేష్, జగన్, వీరన్న, సాయి, పాల్గొన్నారు

## 30న ధర్నాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్
కేబుల్ వినియోగదారులపై బారం మోపుతూ చిన్న కేబుల్ ఆపరేటర్ల మనుగడను దెబ్బతీసేలా ట్రాయ్ తీసుకున్న ఎన్‌టీఓ టూ ప్రైస్ విధానమును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని గ్రామీణ కేబుల్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర కమిటీ కన్వీనర్ బడుగుల ఉపేందర్ కోరారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో కేబుల్ ఆపరేటర్ల డివిజన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు కేబుల్ టీవీ ఛానల్ కు దూరమయ్యే విధంగా ఉందన్నారు. వేలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కేబుల్ టీవీ ఆపరేటర్ వ్యవస్థను లేకుండా చేస్తూ డిటిహెచ్, పే ఛానల్ బ్రాడ్కాస్టర్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ రాయ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసహరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెస్ ఓ బిచ్చినేపల్లి వెంకటేశ్వరరావు, నకిరేకల్, కేతేపల్లి, శాలిగౌరారం అధ్యక్షులు శ్రీను, సైదులు, శ్రీరాములు, ఆపరేటర్లు రామ్మోహన్‌రావు, క్రాంతి, వెంకటయ్య, భిక్షపతి, అశోక్, సతీష్, సురేందర్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ నల్లగొండ కలెక్టరేట్
అనాథ పిల్లలను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీపీసీసీ సభ్యులు,నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి అన్నారు. సోమవారం నల్గొండలోని పిఆర్టియు భవన్లో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనాథ పిల్లల హక్కుల సాధన కోసం అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అనాథ పిల్లల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. విధి వంచితులను,అనాథలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు అనాథలకు దుబ్బాక నరసింహ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, ఎమ్మార్పీఎస్ నల్గొండ నియోజకవర్గ నాయకులు బకరం శ్రీనివాస్, మాల మహానాడు నాయకులు సైదులు పాల్గొన్నారు.

## గౌరవాధ్యక్షులుగా కుక్కుడాల గోవర్ధన్

నవతెలంగాణ -చిట్యాల టౌన్
తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా ద్వితీయ మహాసభలు నకిరేకల్ పట్టణంలో ఆదివారం జరిగినాయి. 2023 -2025 సంబంధించిన నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలలో చిట్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుడు కుకుడాల గోవర్ధన్ గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైనారు ఇతను ఉమ్మడి నల్లగొండ జిల్లా యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ సభ్యునిగా సుదీర్ఘ కాలం 35 సంవత్సరాలు పని చేశారు, గోవర్ధన్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ -కేతేపల్లి
రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం గ్రామ సమీపంలో 65 నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. కేతేపల్లి మండలంలోని మండలంలోని కొర్లపాడు గ్రామానికి చెందిన కుమ్మరి లింగయ్య వయసు 65, చీకటి గూడెం గ్రామ శివారులో 65 నెంబర్ జాతీయ రహదారి వెంట ఉన్న హోటల్ లిటిల్ విలేజ్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్నాడు. లింగయ్య తమ విధులు ముగించుకుని హోటల్ లిటిల్ విలేజ్ ముందు రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ వైపు నుండి విజయవాడ వైపు వెళుతున్న గుర్తుతెలియని కారు ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన లింగయ్యను చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో , నకిరేకల్ శివారులో మృతి చెందాడు. మృతుని కుమారుడు కుమ్మరి జానయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కేతపల్లి ఎస్సై ఎం అనిల్ రెడ్డి తెలిపారు.

## సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ-మర్రిగూడ
మర్రిగూడ మండలంలోని పలు గ్రామాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల మండల, జిల్లా నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యలు పొందితేనే హక్కులు సమానత్వం సాధ్యం

**నవతెలంగాణ-పెద్దవూర**

బాలికలు ఉన్నత విద్యలు పొందితేనే హక్కులు సమానత్వం సాధ్యమని అనుముల ఐసీడీఎస్ అధికారి గంధం పద్మావతి అన్నారు. సోమవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మండలంలోని చలకుర్తి క్యాంపు జవహర్ నవోదయ పాఠశాలలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఆడపిల్లల హక్కుల గురించి చైతన్యం కల్పించడం, బాలిక విద్య ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం, పోషణపై అవగాహన పెంచడం వంటివి జాతీయ బాలికల దినోత్సవ లక్ష్యాలన్నారు. బాలికల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నాయని వివరించారు. ఐసీడీఎస్, పోలీసు సిబ్బంది బాలికలకు హక్కులు, బాధ్యతలు, సమాజంలో ఏవిధంగా మసలుకోవాలనే అనే అంశాలను వివరించారు. ప్రిన్సిపాల్ నాగరాజ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణ లత, నిర్మల, మంజుల, రాధ, ఉమాదేవి, శ్రీలత, సూపర్ వైజర్లు గౌసియా బేగం, వెంకాయమ్మ, టీచర్లు శాంత, యాదమ్మ, వరమ్మ శారద వున్నారు.

## బ్యాక్ లాక్ పోస్టులను వెంటనే విడుదల చేయాలి

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్నయాదవ్ డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీహెచ్పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ భాస్కరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పింఛన్లు 3016 నుండి 6 వేలకు పెంచి 5 వ తేదీలోపు పింఛన్లను అందజేయాలని పేర్కొన్నారు. సదరం స్లాట్ బుకింగ్‌లో కావాల్సిన తేదీలను ప్రకటించాలని, ఐసిడిఎస్ కార్యాలయంలో ఉన్న వికలాంగుల శాఖను అందులోనే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రెడ్డి మాస్ ఇందిరా చౌదరి, తగుళ్ల వెంకన్న, బొడ్డు సైదులు, జంగాల బ్రహ్మం, ఎస్ కె సిద్ధవలి, పి రవి, మాడుగుల ప్రకాష్, వి సైదులు, మౌలానా, ఎన్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీలో అకాడమిక్ కౌన్సిల్ సమావేశం

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

విద్యా సంవత్సరం 2022-23కు సంబంధించి సోమవారం స్థానిక ఎన్జీ కళాశాలలో అకాడమిక్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గణ శ్యామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బోధన రుసుముల వివరాలు, వివిధ విషయాలకు చెందిన బోర్డ్ ఆఫ్ స్టడీస్ తీర్మానాలు, పీజీ కోర్సులకు అటానమి వర్తింపు, సర్టిఫికెట్ కోర్సుల నిర్వహణ, మొదలైన విషయాలపై చర్చించి తీర్మానాలు చేశారు. విద్యా సంవత్సరం 2021 - 22 పరీక్ష ఫలితాలు సమీక్షించి ఆమోదించారు. ఈ సమావేశంలో డాక్టర్ అంజిరెడ్డి, ఎంజియూ అర్థశాస్త్ర ప్రొఫెసర్ అల్వాల రవి, వాణిజ్య శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ రేఖ, కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ యూనివర్సిటీ నామినీలుగా పాల్గొని వివిధ విషయాలపై సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌లు డాక్టర్ అంతటి శ్రీనివాసులు, సయ్యద్ మునీర్‌లు, పరీక్షల నియంత్రణ అధికారి బీ. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న సెమినార్

**నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్**

డాక్టర్ రామానుజన్ జన్మదినోత్సవాన్ని జాతీయ మ్యాథమెటిక్స్ దినోత్సవంగా జరుపుకునే జనవరి 28న రీసెంట్ టెక్నిక్స్ ఇన్ మ్యాథమెటికల్ అప్లికేషన్స్ అంశంపై ఎంజీయూలో సెమినార్ నిర్వహించనున్నట్లు సెమినార్ కోఆర్డినేటర్ డాక్టర్ హైమావతి తెలిపారు. సెమినార్ ప్రతిని రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణారావు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడారు. ఆధునిక సమాజానికి మ్యాథమెటిక్స్ గణనీయమైన సేవలు అందించిందని, నేడు అన్ని రంగాలలో గణిత వినియోగం అత్యంత అవశ్యకమని పేర్కొన్నారు. మేధో సంపత్తి పెంపులో ఉపాధి కల్పనలో చెరగని స్థానం గణితం సొంతం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలో గణితం అభ్యసిస్తున్న విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలను జనవరి 27న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాసరచనలో డాక్టర్ రామానుజన్ జీవిత చరిత్ర. వకృత్వంలో రామానుజన్ వర్క్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్‌లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంజియూ గణిత విభాగం ఆధ్వర్యంలో జరగనున్న ఈ జాతీయ స్థాయి సెమినార్ నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్స్, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, సహకారంతో నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ తెలిపారు. మరిన్ని వివరాలకు డాక్టర్ హైమావతి 9652993027, డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి 9440210856, డాక్టర్ పి మద్దిలేటి 6281897948 సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఆచార్య అల్వాల రవి, డాక్టర్ అంజిరెడ్డి, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ ఉపేందర్ రెడ్డి, డాక్టర్ ప్రేమ్ సాగర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఎన్.కిరణ్ కుమార్, డాక్టర్ రామచంద్రుడు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్లు చోరి చేస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**నవతెలంగాణ నల్లగొండ**

మూగ వ్యక్తుల నటిస్తూ చోరీలో పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను తరలించినట్లు నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొద్ది రోజులుగా తమిళనాడు రాష్ట్రంకు చెందిన శ్రీ యేసు అలియాస్ ధర్విడ్ నల్గొండ పట్టణంలోని కామేశ్వరరావు కాలనీకి చెందిన చింత యాదగిరిలు డే టైంలో నిద్రపోతున్న వ్యక్తులను గమనించి ఇంటిలోనికి వెళ్ళి ఇంటిలో ఉన్న సెల్ పొనులు, నగదు, పర్సులను చోరీ చేస్తున్నారన్నారు. ధోంగతనము చేస్తున్నారు. ఈ నెల 17న వీటి కాలనీలోని చింత సుధీర్ అతని రూములో పడుకుని ఉండగా ఇద్దరు కలిసి వెళ్లి రెండు సెల్ ఫోన్లు ఎత్తుకెళ్లారు. చోరీ చేసిన సెల్ ఫోన్లను రామగిరిలోనే గాంధీ విగ్రహం వద్ద సోమవారం విక్రయించేందుకు రాగా విశ్వసించిన సమాచారం మేరకు ఇరువురిని పోస్ట్ చేసి వారి నుంచి ఒక సెల్ ఫోన్ స్వాధీనము చేసుకోని వారిని రిమాండ్ నిమిత్తము కోర్టుకు పంపడం జరిగిందన్నారు. వీరు గతంలో సంతోషిమాత హాస్పిటల్, శ్రీ లక్ష్మి హాస్పిటల్ లో సెల్ పోను దొంగతనాలు చేసినట్లు అంగీకరించారన్నారు. ప్రజలు ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో కొత్త మనుషులను నమ్మవద్దని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే 100 నంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలి

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**



ప్రభుత్వ పాఠశాలలో చదివేటటువంటి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యత కలిగిన మధ్యాహ్న భోజనాన్ని పెట్టాలని మండల విద్యాశాఖ అధికారి మాతృనాయకు అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని మెనూ పద్ధతి ప్రకారం నాణ్యతగా వడ్డించాలని పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ నాణ్యమైన విద్యను కూడా బోధించాలని అన్నారు . ఎస్ ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అధికమార్కుల సాధించే దిశగా విద్యార్థులకు విద్యను బోధించాలన్నారు. వీరి వెంట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మంద సత్యనారాయణ, ఉపాధ్యాయులు కొర్ర లోక్యా నాయక్, వంట సిబ్బంది ముత్యాలమ్మ, లక్ష్మమ్మ సునీత, నాగమణి, ఈదమ్మ ,తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన

**నవతెలంగాణ-నాంపల్లి**



సోమవారం నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ పాఠశాలలో ప్రదర్శించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నది. గాంధీజీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా నాంపల్లి తహసిల్దార్ చిలుకూరి లాల్ బహదూర్, మండల విద్యాధికారి గురువారం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు 204 దేశాలకు చెందిన స్టాంప్స్, నాణాలు మరియు కరెన్సీ నోట్ల ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలలను భావి భారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా గాంధీజీ విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని అంటూనే, తద్వారా విద్యార్థి దశలోనే వారి సృజనాత్మకతకు పదును పెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ, కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సాహం అందిస్తున్నారని, అందుకు వారు అభినందనీయులని కొనియాడారు. ఈ విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు తరలివచ్చారు. దీంతో ఈ ప్రదర్శనకు విశేష స్పందన లభించింది.

**ఆకట్టుకున్న నూతన ఆవిష్కరణలు..**

భౌతిక, రసాయన, జీవశాస్త్రం విభాగాలలో రూపొందించిన పరికరాలు, నమూనాలు, వాటి పనితీరును విద్యార్థులు ప్రేక్షకులకు వివరించారు. గాలిమర, హృదయ రక్తప్రసరణ, నూతన రవాణా వ్యవస్థ, సౌర శక్తితో విద్యుత్ శక్తిని తయారు చేయుట, యాంటీ స్లీప్ అలారం, ఆర్గానిక్ ఫామింగ్, హైడ్రాలిక్ లిఫ్టింగ్, భూకంపాలను తట్టుకునే గృహ నిర్మాణాలు, రాకెట్ ప్రయోగం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, చేనేత కలలు, రామాయణ, మహాభారత ఇతిహాసములోని కొన్ని గట్టాలను బొమ్మలతో చేసిన నమూనాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, నాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ రావు, ట్రస్మా చండూరు మండల అధ్యక్షులు గొట్టిపర్తి చంద్ర శేఖర్, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ బంధనాదం సురేష్, సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాగరాజు కుటుంబానికి అండగా రాజా బహుదూర్ వెంకటరామరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ

**నవతెలంగాణ-నల్గొండ రూరల్**



నాగరాజు కుటుంబానికి రాజ బహుదూర్ వెంకట్‌రామ్‌రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ అండగా ఉంటుందని ఆ సొసైటీ గౌరవ సలహాదారు గోలి అమరేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల రెడ్డి హాస్టల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తిప్పర్తి మండలం గంగన్నపాలెంకు చెందిన చినపాక నాగరాజు గత మంగళవారం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో డాక్టర్లు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించినారు. ప్రాణాలు దక్కే అవకాశం లేదని భావించిన కుటుంబ సభ్యులు అవయవాలు దానం చేయడానికి ముందుకొచ్చారు. గుండె కళ్ళు కిడ్నీలు చెన్నైలోని హాస్పిటల్‌కి తరలించి అవయవాలు దానం చేశారని తెలిపారు. ఈ విషయాన్ని పత్రికలో చూసిన రాజా బహుదూర్ వెంకటరామారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ నల్గొండ గౌరవ సలహాదారులు గోలి అమరేందర్ రెడ్డి రెడ్డి హాస్టల్ కార్యవర్గ సభ్యులకు తెలియజేస్తూ తనవంతు సాయాన్ని అందజేశారు. నాగరాజు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. సాయం అందించిన వారిలో పోరెడ్డి నరసింహారెడ్డి, పాదూరి ఇంద్రసేనారెడ్డి, రేగట్టె సుధాకర్ రెడ్డి, ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి, రేగట్టె వెంకట గోపాల్ రెడ్డి, చిలుక విద్యాసాగర్ రెడ్డి, బుసిరెడ్డి సుధీర్ రెడ్డి, డాక్టర్ కే .సత్యనారాయణ రెడ్డి( రెడ్డి సంఘం ఖమ్మం) కొలను రాజేందర్ రెడ్డి మందడి నర్సిరెడ్డి కూసుకుంట్ల ముత్యంరెడ్డి బాణాల సురేందర్ రెడ్డి మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా గోలి అమరేందర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తదిరతులు పాల్గొన్నారు.

## లారీపాల్టీ త్రుటిలో తప్పిన ప్రమాదం

**నవతెలంగాణ-నూతనకల్**

అదుపుతప్పి లారీ ద్విచక్ర వాహనంపై బోల్తా పడి పెను ప్రమాదం తప్పిన సంఘటన సోమవారం రాత్రి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాద్ జిల్లా కే సముద్రం నుండి ధాన్యపు బస్తాలతో సూర్యాపేట మ మిర్యాలగూడ వెళ్లే లారీ అతివేగంగా వెళుతున్న లారీ పక్కనే వెళుతున్న ద్విచక్ర వాహనంపై బోల్తాపడడాన్ని గమనించిన ద్విచక్ర వాహన చోదకుడు మల్లేశ్ ద్విచక్ర వాహనం పై నుండి దూకి పరిగెత్తి ప్రమాదం నుండి తప్పించుకున్నాడు, ద్విచక్ర వాహనంపై లారీ పడడంతో ద్విచక్ర వాహనం పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది, సీసీ రోడ్ల నిర్మాణ పనుల నిర్లక్ష్యం పట్ల ఆర్ అండ్ బి ఉన్నతాధికారుల స్పందించి ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ప్రతి నెల జనరల్ బాడీ సమావేశం

**నవతెలంగాణ-చండూర్**

మూడు నెలలు ఒకసారి కాకుండా ఇకనుంచి ప్రతి నెల జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడారు. ఇక ప్రతి నెల మీటింగ్ ఏర్పాటు చేయడం వల్ల అధికారుల పనితీరు, ప్రజా సమస్యల పైన చేసిన తీర్మానాలు పరిష్కారం అవుతాయి అన్నారు. ఆర్డబ్ల్యూ శాఖ వారు పాత పైప్లైన్ ద్వారానే కొన్ని గ్రామాలలో మిషన్ భగీరథ వాటర్ సప్లై చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే ఆ శాఖ వారిని ప్రశ్నించారు. అలా చేయకూడదని 15 రోజులు లో ఏక్కడ ఏ పైపుల ద్వారా సమస్య ఉందో తెలుసుకొని పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశించారు. మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో ఉపాధ్యాయులు సెలవు చీటీలు పెట్టకుండానే హాజరు పట్టికలో సంతకాలు పెట్టి వెళ్ళిపోతున్నారని గ్రామ సర్పంచ్ పల్లె వెంకటయ్య సభ దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధ్యాయులు హిస్టారితిగా వ్యవహరిస్తున్నారని, సమయపాలన పాటించడం లేదని సభలో లేవనెత్తారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామాలలో ప్రజాప్రతినిధులు ఆ స్కూల్ ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించి రాని వారి ఉపాధ్యాయులు ఆబ్సెంట్ అని రాయాలని సూచించారు. ఎలక్ట్రిసిటీ ఏఈ ఆఫీస్ వద్ద స్తంభాలు ఉండి కూడా గ్రామాలలో స్తంభాలు వేయడం లేదని ఆయా గ్రామ రైతులు తన దృష్టి తీసుకొచ్చారని ఎమ్మెల్యే ఎలక్ట్రిసిటీ ఏఈ నీ ప్రశ్నించారు. రైతులు స్వయంగా వచ్చి నిన్ను కలిస్తేనే తప్ప స్తంభాలు వెయ్యవా అని వ్యక్తం చేశారు. అదే వెంచర్ల లో వాళ్ల అడగగానే వెంటనే స్తంభాల ఏర్పాటు చేస్తావా అని ఆయన మండిపడ్డారు. తదితర విషయాలపై చర్చించారు. ప్రజాప్రతినిధులు సమయపాలన పాటించి ప్రతిసారి ప్రజా సమస్యల పైన దృష్టి సారించి జనరల్ బాడీ సమావేశానికి పూర్తిస్థాయిలో రావాలన్నారు. ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జడ్పిటిసి కర్నాటి వెంకటేశం, వైసిపి మందడి నరసింహారెడ్డి, ఎంపీడీవో యాకూబ్ నాయక్, తాసిల్దార్ గణేష్ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయించాలి

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**



ఈ-శ్రమ్ పోర్టల్ నందు అసంఘటిత కార్మికులను ఉచిత నమోదుకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో ఈ ఆశ్రమ్ పోర్టల్ నందు అసంఘటిత రంగ కార్మికుల ఉచిత నమోదు ప్రక్రియకు సంబంధించి వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల నాయకుల తో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆశ్రమ్ పోర్టల్‌లో చేరిన ప్రతి అసంఘటిత రంగ కార్మికునికి 12 అంకెల ప్రత్యేక గుర్తింపు కార్డు ( యూఏఎన్ ) యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.16 నుండి 59 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరు అర్హులన్నారు. ఈ సమావేశం లో కార్మిక శాఖ ఉప కమిషనర్ రాజేంద్ర ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.